ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం f: fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

19-10-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 259, పేజీలు : 10+4 వెల : 6.50


## బిల్కిన్ బానో కేసు: నవంబర్ 29కి వాయిదా

## జయలలిత మృతి కేసు: శశికళపై విచారణ!

5లో



## సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మళ్లీ డి. రాజా

### మోడీ సర్కార్‌ను గద్దె దించడమే లక్ష్యం: మహాసభల తీర్మానం

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** అసమర్థ విధానాలతో దేశాన్ని అధోగతి పాల్జేస్తున్న ప్రధాని నరేంద్రమోడీని గద్దె దించే పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మరో పర్యాయం స్పష్టం చేసారు.ఈ ప్రధాన లక్ష్యం కోసం వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తులనే ఏకం చేసేందుకు సిపిఐ ప్రయత్నిస్తోందని తెలిపారు.ఆయన సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మరో పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడ గురుదాస్ గుప్తా నగర్‌లో సిపిఐ 24వ జాతీయ మహాసభలు జరుగుతున్నాయి.ఈ నెల 14వ తేదిన ఆరంభమైన ఈ మహాసభల తొలి రోజున భారీ ర్యాలీ, బహిరంగ సభజరిగింది. ఆ మరుసటి రోజు ≫7



సుగంబాబు (ఫైల్)

## 'రెక్కలు' కవి సుగంబాబు కన్నుమూత

**హైదరాబాద్ / గుంటూరు, అక్టోబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ కవి, పైగంబర కవుల్లో ఒకరైన సుగంబాబు(74) మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో కన్నుమూశారు.. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు.. గుంటూరుకు చెందిన సుగంబాబు రచయిత, దర్శకుడు, జర్నలిస్టుగా కూడ పనిచేశారు. జర్నలిజంలోకి రాకముందు ≫2



## మిర్చి బంగారం!

### క్వింటాలు రూ. 90 వేలు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎండు మిర్చి బంగారం ధరను మించిపోయింది. దేశీ మిర్చి ధర మరోసారి ఆల్ టైం రికార్డును నమోదుచేసింది. రాష్ట్రంలోని వరంగల్ జిల్లా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో దేశీ మిర్చి ఏకంగా 90 వేలరూపాయలుపలికి చరిత్రను సృష్టిం ≫2

## ఆరుతడి పంటలకు మద్దతు ధర పెంపు

**హైదరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** దేశంలోని రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. రైతుల ఆదాయం, పంటల ఉత్పత్తి పెంపునకు ప్రోత్సాహంలో భాగంగా ఆరు పంటలకు కనీస మద్దతు ధర పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో మంగళవారం సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఇఎ) రబీ పంటలకు మద్దతు ధర పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ ఆరుతడి పంటలకు మద్దతు ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఇఎ) సమావేశంలో గోధుమ,కందులు, శన ≫2

# పట్టణ ప్రాంతాల్లోనూ భూరక్ష పథకం



### 123అర్బన్ ప్రాంతాల్లో 15లక్షల ఎకరాల్లో సర్వే

### తొలివిడత హక్కుపత్రాలు నవంబర్‌లో అందజేత

### సమగ్రభూసర్వేతో రెవెన్యూ ప్రక్షాళనం: సీఎం జగన్

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణ,నగర ప్రాంతాల్లో కుడా వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.మున్సిపాలిటీలు,నగర పంచాయతీలు,నగరపాలక సంస్థలతో కలిపి 123 ప్రాంతాల్లో 15,02,392 ఎకరాల్లో సర్వే నిర్వహిస్తామన్నారు.నవంబరులో తొలివిడుత సర్వే నిర్వహించిన గ్రామాల్లో హక్కుల పత్రాలు అందిస్తామని తెలిపారు.వైఎస్సాఆర్ జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష ,సమగ్రభూసర్వే పథకంపై సమీక్షను నిర్వహించారు, ఈ సందర్భంగా సమగ్ర సర్వే పురోగతిపై అధికారుల నుంచి నివేదికలను సీఎం జగన్ తీసుకున్నారు.సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ 2023 జనవరిలో సర్వే ప్రక్రియను ప్రారంభించి మే నెల నుంచి హక్కులపత్రాలను పంపిణీ ప్రారంభమయ్యేలా ముందుకుసాగుతామన్న అధికారులు ఆ దిశలో కార్యచరణ చేపట్టాలన్నారు.అందుకు అనువుగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు.ఆగస్టు23 నాటికి ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు.తమ ప్రభుత్వం చేపట్టిన ఈ పని వలన రెవెన్యూ వ్యవస్థ సమగ్రం ప్రక్షాళనవుతుందన్నారు.దీని వలన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే దుగ్ధతతో విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు.తాము ఎటువంటి అడ్డంకులు సృష్టి చేస్తున్నామన్నారు.ప్రజలు నమ్మి పాలన అప్పగించారని,వారికి మంచి చేసే దిశలోనే ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు.సమగ్ర భూసర్వే సందర్భంలో ఎక్కడా చిన్న వివాదం తలెత్తకూడదనే ఉద్దేశంతో ప్రతి మండల కేంద్రంలో సంచార న్యాయశాలలు(మొబైల్ ట్రిబ్యునల్స్ )ను తక్షణం అమలులోకి తీసుకునిరావాలని అధికారులను ఆదేశించారు.వీటిని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.సర్వేకి సంబంధించినప్రతి అంశానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పైలెట్ ప్రాజెక్ట్ పూర్తి,సంచార న్యాయశాలలు,గ్రామాల సచివాలయాల్లోనే అందుబాటులో రిజిస్ట్రేషన్లు తదితరంశాలపై అధికారులనుంచి సమగ్ర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలు పూర్తయిన సంచార న్యాయస్థానాలుంటే భూవివాదాల పరిష్కారానికి వీలు చిక్కుతుందన్నారు.దీని వలన న్యాయపరంగా దక్కే హక్కులను వీలైనంత త్వరగా పొందేందుకు వీలు ఉంటుందన్నారు.సర్వే సందర్భంగా తలెత్తే వివాదాల్లో ప్రభుత్వ పరమైనవి.వ్యక్తిగతమైన వాటిని వేరుగా గుర్తించాలన్నారు. సర్వేనంబర్లు జాబితాలో ఈ వివాదాలను స్పష్టంగా పేర్కోనాలన్నారు.దీనివల్ల కొనగోలుదారులకు ఈభూమి లీగల్‌గా క్లియర్‌గా ఉందా?లేదా? ≫2

### ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం

# కలిసి నడుస్తాం

### చంద్రబాబు, పవన్ కల్యాణ్ సంఘీభావం

### తెలియజేయడానికి వచ్చానన్న చంద్రబాబు

### అన్ని రాజకీయ పార్టీలతో కలిసి వైఎస్సార్సీపై పోరాటం

### టిడిపి, జనసేనకే కాదు, మిత్రపక్షమైన బిజెపికి కూడా ఇలాంటి పరిస్థితే రావొచ్చు: పవన్



మంగళవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలతో కలిసి పోరాటం చేస్తామని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు,పవన్ కల్యాణ్‌లు స్పష్టం చేసారు.జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను మంగళవారం తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు,అసెంబ్లీలో విపక్షనేత నారా చంద్రబాబు నాయుడు కలుసుకున్నారు. ఇది ఏపీ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యతాంశంగా మారింది. దాదాపు ఐదేళ్ల తరువాత పవన్, చంద్రబాబులు భేటీ అయ్యారు.విశాఖ పట్టణంలో నిన్న,మొన్న చోటు చేసుకున్న సంఘటనలు,పవన్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపట్ల చంద్రబాబు ఇప్పటికే ప్రభుత్వంపై విమర్శలు చేసారు.విజయవాడ నోవాటెల్ హోటల్‌లో బసచేస్తున్న పవన్ కల్యాణ్‌ను ఈ నేపథ్యంలో చంద్రబాబు ఆయనను కలుసుకున్నారు.భారత జనతా పార్టీతో జనసేనకు పొత్తు ఉన్న వారితో కలిసి ముందుకు వెళ్లలేక పోతున్నామని పవన్ తమ పార్టీ కార్యకర్తల సమావేశంలో వ్యాఖ్యానించారు.ఈ క్రమంలో చంద్రబాబు జనసేనాని పవన్‌ను కలుసుకుని,పలు అంశాలపై చర్చలు జరిపారు.కీలకంగా ప్రభుత్వం విపక్షాలను అణచివేసేందుకు పోలీసు యంత్రాంగాన్ని పూర్తి దుర్వినియోగం చేసుకుంటుందనే అంశంపై వారిద్దరి మధ్య ప్రస్తావనకు వచ్చింది.ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ప్రతి పోరాటానికి జనసేనకు తెలుగుదేశం మద్దతు ఇస్తోందని చంద్రబాబు చెప్పారు. రాజకీయంగా తాము కొత్త వ్యూహాన్ని అనుసరిస్తామని, ఈ విషయంలో పార్టీలో చర్చించుకుంటామని పవన్ చంద్రబాబుకు స్పష్టం చేశారు. ≫2

### ప్యాకేజి స్టార్‌నంటే చెప్పుతో కొడతా..

### బిజెపితో కలిసి ముందుకు వెళ్లలేక పోతున్నాం: పవన్

2లో

## వేగంగా వ్యాపిస్తున్న బిఎఫ్-7 కొత్త వేరియంట్

### మొదటికేసు గుజరాత్‌లో గుర్తింపు

### మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు



**ముంబయి, అక్టోబరు 18:** అత్యంత వేగంగా వ్యాప్తిచెందే కరోనా ఉపవేరియంట్‌ను కొత్తగా గుర్తించారు. బిఎఫ్.7 వైరస్‌ను భారత్‌లో మొదటిసారి గుర్తించారు. మొదటి సారి చైనాలో గుర్తించిన ఈవైరస్ శరవేగంగా అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, బెల్జియం లకు విస్తరించింది. మొట్టమొదటి కేసును గుజరాత్‌లో గుర్తించారు. ≫7

## కుప్పకూలిన హెలికాప్టర్

### కేదార్‌నాథ్‌లో దుర్ఘటన

### పైలట్ సహా ఏడుగురు మృతి

**డెహ్రాడూన్, అక్టోబరు 18:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్‌కు సమీపంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. యాత్రికులతో వెళుతున్న ఓ హెలికాప్టర్ కుప్పకూలింది. కేదార్‌నాథ్ ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరంలోఉన్న గరుడ్ చట్టీ ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పైలట్ సహా ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. గుప్తకాశీ నుంచి కేదార్‌నాథ్‌కు యాత్రికులతో బయల్దేరిన ఈ హెలికాప్టర్, టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కూలిపోయింది. ≫2



కేదార్‌నాథ్‌లో కుప్పకూలిన హెలికాప్టర్ దగ్ధమవుతున్న దృశ్యం

# రాష్ట్రంలో జంగిల్ రాజ్

### ఏపీలో అంబేద్కర్ రాజ్యంగం అమలు కాలేదు, రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోంది

### కడప కేంద్ర కారాగారంలో ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని పరామర్శించిన నారా లోకేష్

**కడప క్రైం, అక్టోబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టారని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ ధ్వజమెత్తారు. అక్రమ కేసులతో కడప కేంద్ర కారాగారంలో ఉన్న ప్రొద్దుటూరు తెదేపా ఇన్‌ఛార్జి జి.వి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని మంగళవారం నారా లోకేష్ పరామర్శించారు. హైదరాబాదు నుంచి ప్రత్యేక విమానంలో కడప ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు తెదేపా నాయకులు కడప పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా ఇన్‌ఛార్జి ఆర్. శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మల్లెల లింగారెడ్డి, కమలాపురం ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి, మైదుకూరు పుట్టా సుధాకర్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, కడప మైనార్టీ నాయకులు అమీర్‌బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డు



మంగళవారం మీడియాతో లోకేష్

మార్గం ద్వారా కడప కేంద్ర కారాగారానికి చేరుకున్న లోకేష్ సుమారు గంట పాటు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మిలాకత్ నిర్వహించారు. నారా లోకేష్ కడపకు రానున్న నేపథ్యంలో జిల్లా పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించి అడుగడుగునా బందోబస్తు నిర్వహించారు. జైల్లో ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని కలిసే సమయంలో 5 మందిని మాత్రమే లోకేష్‌తో పాటు అనుమతించారు. ఈ సందర్భంగా అక్రమ అరెస్టు నుద్దేశించి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్టపరిపాలన కొనసాగుతోందని అవినీతి ఆరోపణలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన రాష్ట్ర సీఎం జగన్ తెదేపా నాయకులు, కార్యకర్తలపై ఇప్పటికే ఎన్నో కేసులు పెట్టారన్నారు. 60 మంది ముఖ్య నాయకులు, 5వేల మంది కార్యకర్తలు, 70 మంది కార్యకర్తలను, నాయకులను హత్య చేశారన్నారు. వేల కోట్ల ఆస్తిని పేదలకు దానం చేసిన వ్యక్తి అశోక్ గజపతి రాజు అని అలాంటి వ్యక్తిపై అక్రమ కేసులు పెట్టి వేధించిన చెత్త ప్రభుత్వమని విమర్శించారు. అంతే కాకుండా సీనియర్ నాయకులు ఎనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చిన్నరాజప్ప కాకినాడలో ఓ వివాహానికి వెళ్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వ విధానాలనుఎండగడుతూ నిలదీస్తున్నారని ≫7



మంగళవారం జోడో యాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎఐసిసి ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ

# జోరుగా జోడో యాత్ర

### రాహుల్‌కు మద్దతుగా యాత్రలో పాల్గొన్న కెవిపి, రఘువీరా, బాపిరాజు ప్రభృతులు

**ఆలూరు,అక్టోబరు 18,ప్రభాతవార్త:** మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీల తనయుడు ఏఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్‌గాంధీ కాశ్మీర్ నుండి ప్రారంభమైన భారత్ జోడో యాత్ర మంగళవారం ఉద యం 7గంటలకు ఏపిలోని కర్నూల్ జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వికి చేరుకుంది. రాహుల్ గాంధీకి రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నాయకులు,మాజీ మంత్రులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఆయనకు పూల మాలతో ఘనస్వాగతం పలికారు. హాలహర్వి బస్టాండ్ వద్ద ఉదయం 7.15ని౹౹లకు ప్రారంభమైన జోడో యాత్ర కురువల్లి,అగ్రహారం మీదుగా,ఆలూరు సమీపానికి చేరుకుంది. అల్పాహారం సేవించి విరామం తీసుకున్నారు. సాయంత్రం 4గంటలకు యాత్ర ప్రారంభమై ఆలూరు,హులేబీడు,మణేకుర్తి గ్రామానికి చేరుకుని సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ దేశాన్ని అప్పుల ఊబిలో బిజెపి పడేసిందన్నారు. గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గిస్తామని,రైతులకు రూ.3లక్షల రుణమాఫీ అందిస్తామని, నిరుపేద కుటుంబాలకు నెలకు రూ.6వేలు అందిస్తామని, ఏపికి ప్రత్యేక హోదా అమలు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం రాత్రి చాగి గ్రామానికి చేరుకుని బసచేశారు. హాలహర్విలో ప్రారంభమైన పాద యాత్రకు మద్దతుగా ఏపిలోని పలువురు కాంగ్రెస్ నాయకులు మద్దతు పలికారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సన్నిహితుడు కెవిపి రామచంద్రరావు, మాజీ పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి,పి సుబ్బరామిరెడ్డి, కనుమూరి బాపిరాజు, చింతామోహన్, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్,తెలంగాణ పిసిసి మాజీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి జెడి శీలం, పొప్పల రాజు,ఏపి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్,మాజీ ఎంపి హర్ష కుమార్,వరదరాజులురెడ్డి, కర్ణాటక కెపిటిసి అధ్యక్షులు డికె శివకుమార్, పార్థసారథిరెడ్డి, లక్ష్మీనరసింహయాదవ్ తదితరులు యాత్రలో పాల్గొన్నారు.

ఆలూరు నియోజకవర్గంలో మంగళవారం రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలూరు పట్టణం జనసంద్రంగా మారింది. అలాగే రాహుల్‌గాంధీ పాద యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

# పవన్ ప్యాకేజి స్టారే, దత్తపుత్రుడే

### మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ,అక్టోబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు మూమ్మాటికి పవన్ కల్యాణ్ ప్యాకేజీ స్టారే నని,చంద్రబాబుకు దత్తపుత్రుడే మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.వైకాంగ్రెస్ నేతలను మంగళగిరిలో జరిగిన జనసేన కార్యకర్తల సమావేశంలో అత్యంత పచ్చిబూతులు,తిడుతూ వైకాంగ్రెస్ కార్యకర్తలను చెప్పు తీసుకుని కొడతానని రెచ్చిపోయాడన్నారు. ఇప్పటి వరకు తాను పవన్ ప్యాకేజీ స్టార్ అనలేదని,ఇప్పుడు జరిగిన పరిణామాలతో నమ్ముతున్నారన్నారు.ఎక్కడ ఎవ్వరిని కొడతాడో చెబితే అక్కడికి వస్తామన్నారు.తనను ప్యాకేజీ స్టార్ అంటే చెప్పుతో కొడతానంటూ,రాయడాని వీలులేని భాషలో ఆరోపించారు.దీంతో వైకాంగ్రెస్ నేతలు రంగంలోకి దిగారు. వారిలో జోగి రమేష్, అమర్నాథ్‌రెడ్డి,అంబటి రాంబాబు, కొట్టు సత్యనారాయణలు, పలువురు శాసనసభ్యులు పవన్ కల్యాణ్ ప్యాకేజీ స్టార్ అని ఆరోపించారు. ఏ సెంటరుకు రమ్మంటే వస్తామని, తమపై దమ్ముంటే యుద్ధం చేయాలన్నారు. రౌడీలు,గుండాలు ఈ వెనుక ఉన్నారు. చంద్రబాబు డైరెక్షన్‌లో నువ్వు పార్టీ కార్యకర్తలు ముసుగులు కప్పి దాడులు చేయించావన్నారు.ఈ నేపథ్యంలో పవన్ మాట్లాడిన వెంటనే సహజంగా వెంటనే ప్రత్యారోపణలకు దిగే



మాజీ మంత్రి పవన్‌పై మంగళవారం తీవ్ర స్థా యిలో ధ్వజమెత్తారు. సభలో నువ్వు మాట్లాడలేదు, చంద్రబాబు స్క్రిప్ట్ చదివావు అన్నారు.నీకో స్థిరత్వం లేదు,నోటికి వచ్చింది వాగుతావు. ≫7

వార్త


ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతి వ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.

-థామస్ జఫర్సన్

# యువతపై 'మాదక' వలయం


దేశంలో అదుపులేకుండా పెరుగుతున్న మాదకద్రవ్యాల ఉత్పత్తి,సరఫరా, వినియోగం ప్రమాదఘంటికలు మోగిస్తున్నాయి. ఒకనాడు కేవలం నగరాలకే పరిమితమైన ఈ విష సంస్కృతి ఇప్పుడు పొగమంచులా పట్టణాలకు, గ్రామాలకు కూడా విస్తరిస్తున్నది. భారతదేశ జనాభాలోదాదాపు ఐదు శాతం మత్తుమందులకు బానిస అయ్యారనే వార్తలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. మత్తువ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభమైందికాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. యేడాదియేడాదికి ఇది పెరిగిపోతున్నది. ప్రమాదకర పరిస్థితులను నివారించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వయంత్రాంగం కంటితుడుపు దాడులతో చేతులు దులుపుకుంటున్నది.మాదకద్రవ్యాలపై కొన్ని పాశ్చాత్య దేశాలు యుద్ధమే చేస్తుంటే మన దేశంలో ఆ పరిస్థితి ఏమాత్రం కన్పించడంలేదు.ఎలా నిరోధించాలో స్పష్టంగా తెలిసినా ఈ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని అభివృద్ధివైపు నడిపించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసికోరల్లో చతికిల పడుతున్నాడు. మనదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఈ మత్తుసామ్రాజ్యం విస్తరించిపోతున్నది. కేంద్ర సామాజిక, న్యాయ సాధికారిత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అఖిలభారత వైద్యవిజ్ఞానసంస్థ నేషనల్ డ్రగ్స్ డిపెడెన్లేన్స్ సెంటర్ సంయుక్తంగా చేసిన సర్వేలో అనేక విస్తుపోయే వాస్తవాలు ఇటీవల వెల్లడయ్యాయి. దేశవ్యాప్తంగా నూట ఎనభైఆరు జిల్లాల్లో దాదాపు రెండు లక్షలకుపైగా ఇళ్లల్లో నాలుగు లక్షల డెబ్భైవేల మందిని పైగా కలుసుకుని వివరాలు సేకరించారు. మత్తుమందుల వినియోగంలో క్షేత్ర స్థాయిలో ఇంతటిసమగ్రంగా పరిశీలన గతంలో ఎప్పుడూ జరగలేదనే చెప్పొచ్చు.దేశజనాభాలో 2.8శాతంగంజాయి, రెండు శాతం ఓపియం వంటి నల్లమందు, హెరాయిన్ వంటి మత్తుమందులు వాడుతున్నట్లు సర్వేలో బయట పడింది. కొద్దిమంది మాత్రమే రసాయనాలతో కూడిన మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు వెల్లడయింది. ఇప్పుడు ఇక గంజాయి సాగు విపరీతంగా పెరిగిపోయింది. అటు రసాయనిక మాదకద్రవ్యాల ఉత్పత్తి నేరుగా విదేశాల నుంచి దిగుమతి అవుతున్న ఖరీదైన మత్తుమందులు ముఖ్యంగా యువతను మత్తుకోరల్లో విలవిల్లాడిస్తున్నాయి. దేశంలో ఉత్తరప్రదేశ్, పంజాబ్, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల్లో భారీగా వినియోగం, ఉత్పత్తి జరుగుతున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దుల్లో ఉన్న అడవుల్లో భారీస్థాయిలో గంజాయి సాగు జరుగుతుంది. ఈ విషయం ఇటు అధికారులకు, అటు పాలకులకు తెలిసినా భౌగోళిక పరిస్థితుల కారణంగా అడ్డుకోలేకపోతున్నారు. ఆ ప్రాంతాల్లో పండే గంజాయి భారతదేశం మొత్తానికి ఎగుమతి అవుతున్నది. ముంబయి నుంచి జలమార్గంలో విదేశాలకు కూడా సరఫరా అవుతున్నట్లు ఇటీవల పట్టుబడుతున్న కేసులు వెల్లడిస్తున్నాయి. అమెరికా తర్వాత గంజాయిని అత్యధికంగా భారతదేశంలోనే స్వాధీనం చేసుకుంటున్నారు. యాంఫిటమైన్ టైప్ స్టిమ్యులెన్స్ తరహా రసాయనిక మందుల తయారీలో ఆసియాఖండం మొత్తంమీద మయన్మార్,ఇండియాలోనే అత్యధికంగా ఉన్నట్లు వెలుగుచూసింది. ఔషధతయారీ పరిశ్రమకు కేంద్రంగా మారిన హైదరాబాద్‌లో చాపకింద నీరులా ఎటిఎస్‌తరహా మత్తుమందుల ఉత్పత్తి విస్తరిస్తున్నది. మూతబడ్డ ఔషధ పరిశ్రమలను లీజుకు తీసుకొని కొంతమంది మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేసే వ్యాపారం చేస్తున్నారు.హైదరాబాద్ నగర శివారులో ఇలాంటి పరిశ్రమ ఒకటి పట్టుబడింది.ఆ పరిశ్రమ నుంచి ఆసియా దేశాలకు ఈ మత్తుమందును ఎగుమతి చేస్తున్న విషయం కూడా వెలుగు చూసింది. నాచారం పారిశ్రామిక వాడలో కూడా ఇలాంటి పరిశ్రమను కొనుగొన్నారు. ఇక విదేశాల నుంచి వస్తున్న కొకైన్,బ్రౌన్‌షుగర్ లాంటివి పెద్ద ఎత్తున పట్టుబడుతున్నాయి.మొన్న జలమార్గంలోవస్తున్న పన్నెండువందల కోట్ల విలువైన మత్తుమందులు ఆకస్మిక దాడుల్లో కొనుగొన్నారు. మంగళవారం పంజాబ్‌లో రెండున్నర కోట్ల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. ప్రతి రోజూ దేశంలో ఎక్కడో దగ్గర వందలాది కోట్ల విలువైన ఈ మత్తుమందులు పట్టుబడుతూనే ఉన్నాయి. సరఫరా అవుతున్న దాంట్లో పట్టుబడుతున్నది పదిశాతం కూడా ఉండకపోవచ్చునని అధికారవర్గాలే చెప్తున్నాయి. ఈ పట్టుబడిన కేసుల్లో కూడా నేరస్తులు జైళ్లకు వెళ్లి వచ్చి తిరిగి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు.పోలీసులు,చట్టాలు, జైళ్లన్నా ఈ వ్యాపారులకు భయంభక్తి లేదనే విషయం మళ్లీ పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. చాలా కేసులు వీగిపోతుండడం కూడా ఇందుకు కారణం. ఈ వ్యాపారం,వాడకం ఏరూపంలో ఉన్నా నిర్దాక్షిణ్యంగా కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. అందులో మరోవాదనకు తావులేదు.ఇప్పుడు ఈరక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పాఠశాలలకు కూడా విస్తరించడంఆందోళన కలిగిస్తున్నది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే.ఎనిమిది,తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలను కూడా ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈమత్తులోకి దించుతున్నారు.ఈమాదకద్రవ్యాల వ్యసనం వినాశనానికి దారితీస్తుందని, దీనిని సమైక్యంగా ఎదుర్కొని నిరోధించాలని ఎందరో పెద్దలు ఏనాటి నుంచో పిలుపునిస్తున్నారు.ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు కలిసికట్టుగా ఈ మహమ్మారిపై పోరుతలపాల్సిన సమయమిది.

ప్రతిభ గనిలోని బంగారం వంటిది అయితే, తెలివి ఆ బంగారాన్ని బయటకు తెచ్చే కార్మికుని వంటిది.



బ్లెస్సింగ్‌టన్

ప్రభుత్వ విధానంలో ఒక ప్రయోగం ప్రజాస్వామ్యం. అది ఓట్లను లెక్కించగలదే కాని, దాని బరువును చూడలేకపోవడం దాని దౌర్బల్యం.



విలియం రాల్ఫ్‌ఇంగే

## ప్రజావాక్కు



### చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ చిట్ ఫండ్స్ మోసాలు శృతిమించిపోతూ ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడివరంగల్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్స్ సంస్థలుప్రజలు,ఉద్యోగులు,ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతీ నెలా చిట్టీ డబ్బులు తీసుకుని చిట్టీ పూర్తి అయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయా చిట్‌ఫండ్స్ సంస్థల ముందు ధర్నాలు, గొడవ చేస్తున్న సందర్భాలు ఎక్కువగా ఉంటున్నాయి. అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీదకోట్లాది రూపాయలు కూడబెట్టి ఇల్లు, భూములు కొంటూ వారి ఆస్తులు పెంచుకుంటూ చీటీలు వేసేవారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. ప్రభుత్వం, పోలీసుశాఖ స్పందించి చిట్ ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిట్టీ దారులకు డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, కలువాయి నెల్లూరుజిల్లా

### రైతుల పరిస్థితి దయనీయం!

అటు దేశంలో, ఇటురాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది.అధికవర్షాలు,అనూహ్యంగా పెరిగిన ఎరువుల, క్రిమిసంహారక మందుల ధరలు, కూలీల సమస్యతో వ్యవసాయం ఏ మాత్రంగిట్టుబాటుకావడం లేదు. పంట చేతికొచ్చే సమయంలో అధిక వర్షాలు తీవ్రనష్టం కలిగిస్తున్నాయి. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న పాలకులు అందుకు భిన్నంగా రైతుల వ్యవసాయ, కుటుంబ ఖర్చులను రెట్టింపు చేశారు. మరల ఏదోరైతులకు పెద్ద సాయం చేసినట్లు రైతు భరోసా, కిసాన్ సమ్మాన్ అంటూ పత్రికల్లో భారీ ప్రకటనలు గుప్పిస్తున్నారు. తాము చేసిన వాగ్దానాలమాట మరిచి కోట్ల రూపాయల ఖర్చుతో మభ్యపెట్టే భారీప్రకటనలు విడుదల చేయడం సిగ్గుచేటు.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### బయటపడేస్తున్న బయో వ్యర్థాలు

ఆస్పత్రులు,ల్యాబ్‌లలో వినియోగించే సిరంజీలు, చీము, రక్తం అద్దినదూది,చేతితొడుగులు,మాస్క్‌లు, కాలంచెల్లిన మందులు, ఇంజక్షన్ సీసాలు తదితర ఆస్పత్రి వ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం జరగట్లేదు. ప్రభుత్వ ఆస్పత్రులలో కొంతమేర నిబంధనలను పాటిస్తున్నా, కొన్నిప్రైవేట్ ఆస్పత్రులు, గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్నవారు తమ ఇష్టానుసారంగా వీటిని బయట పడేస్తున్నారు.బయటపడేసిన సూదులు, బ్లేడ్లు గుచ్చుకొనిచెత్తసేకరణ సిబ్బందిఅనారోగ్యం పాలవుతున్నారు. నిబంధనలను చాలా ఆస్పత్రులు పాటించడం లేదు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆకలి తీర్చని ఆర్థికశక్తి!

ప్రపంచ ఆకలి సూచీ తాజా గణాంకాల ప్రకారం భారత్ 121 దేశాలో దిగువన 107వస్థానంలోఉంది. ఆసియాలో పాకిస్థాన్, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ కన్నా తీసికట్టుగా ఉంది. అంతర్గత అలజడులతో సతమతమవుతున్న అఫ్ఘానిస్థాన్ కన్నా మాత్రమే కాస్తా మెరుగ్గా ఉంది. ఈ స్థితి గత సంవత్సరం ఉన్న స్థితి కన్నా దిగజారింది. ఈ మధ్యనే ఆర్థిక శక్తిగా బ్రిటన్‌ని వెనక్కినెట్టి భారత్ ప్రపంచంలోనే ఐదోస్థానం ఆక్రమించిన ఘనతను చూశాం. మరికొన్నేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా అవతరించబోతుందన్నవార్తలు వింటున్నాం. అయితే ఆర్థిక శక్తి నాణేనికి మరోవైపుఆకలిశక్తిగా అవతరిస్తే ఫలితమేముంటుంది? ప్రపంచ ఆకలిసూచీగణాంకాలు కూడా ఆషామాషీగా లెక్కించినవి కాదు. 2030సంవత్సరానికల్లా ఆకలిని నిర్మూలించాలన్న ఐక్యరాజ్య సమితి లక్ష్యానికి భారత్ దూరంగానే ఉందనిచెప్తోన్న గణాంకాల్లో ఉన్నవాస్తవాన్ని గుర్తించిప్రభుత్వం తగుపథకాల్ని చేపట్టాలి.

- డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ప్రధాని చెప్పాలి

రాష్ట్రానికి రాజధాని అమరావతేనని రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రులు ప్రకటనలు చేస్తున్నారు. ఎనిమిది సంవత్సరాలక్రితం అమరావతిలో రాజధాని శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ రాజధాని విషయంలో అనేక వాగ్దానాలు చేశారు. అంతేగాక దేశ ప్రధానిగా రాష్ట్రం బాగోగులు చూడాల్సిన బృహత్తర బాధ్యత ఆయన మీద ఉంది. అయితే దురదృష్టవశాత్తు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంలోనూ అమరావతి గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు. ఈ విషయంలో ప్రధానిగా ఆయన వ్యవహారశైలి బాధ్యతారాహిత్యంగా ఉంది. రాష్ట్ర బిజెపి నేతలు కూడా విభజన హామీల అమలులో రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ లబ్ధి కోణంలోనే చూస్తున్నారు. హామీలు అమలు చేయకుండా మనుగడ లేదన్న సత్యాన్ని నేతలు గ్రహించాలి.

-జి.రామకృష్ణ,ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ముందడుగు

ఎవరైనా ఒక కార్యం చేయతలపెడితే చాలు వీరిని అనేక సమస్యలు చుట్టుముడుతుంటాయి.అవరోధాలు,ఆటంకాలు ఏర్పడుతూంటాయి. వారంటె ఇష్టంలేని వారు ఏవేవో అంటుంటారు. తమ మాటలతో వీరినినిరుత్సాహ పరుస్తుంటారు. కార్యసాధన కోసంవేగంగా వెళుతున్న వీరికి మోకాలు అడ్డుపెట్టి పడేయాలని చూస్తుంటారు. అయితే ఇలాంటి వారిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ సంకల్పబలంతో ధైర్యంగా తమ లక్ష్యం వైపు సాగిపోవటం చేయాలి. అదే ఉత్తమం.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజల గోడు పట్టని మునుగోడు ఎన్నిక!

**ఈ ఉప ఎన్నికల ఓటింగ్ నాటికి ఎన్ని చిత్రాలు ఎన్ని ఘర్షణలు తలెత్తినా అన్నింటిని చిత్తుచేస్తూ ఓటర్ మహాశయుడు మటన్ ముక్క, మందు, మనీ మాయలో పడకుండా ఎక్కడికక్కడ వివేకంతో గతంలోని ఈ గడ్డపోరాటాల వారసత్వ స్ఫూర్తితో చైతన్యవంతులై పార్టీల కుతంత్రాలను కట్టడిచేస్తూ కూడబలుక్కునే తోడు దొంగల బాగోతాన్ని బద్దలు కొడుతూ ముందుకు వెళితే ఏ గోడు ఉండదు. అంబేద్కర్ అందించిన ఓటు వజ్రాయుధంతో మరెక్కడా మరో ఉప ఎన్నికలు పునరావృతం కాకుండా సరైన నిర్ణయంతో పార్టీలకు నాయకులకు వణుకుపుట్టేలా చరిత్రను తిరగరాయండి.**



మేకిరి దామోదర్

మునుగోడు ఉప ఎన్నిక ఎందుకోసం. ఈ నియోజకవర్గంలో స్వాతంత్య్రం సిద్ధించిన నాటి నుండి అభివృద్ధిలో ఎవరిది ఎంతపాత్ర ఉంది. ఈ నియోజకవర్గంలో ఏ సామాజిక వర్గ ప్రజలు ఉన్నారని పరిశీలిస్తే బిసి, ఓబిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, బహుజనులు అధికంగా నివసిస్తున్నారు. కానీ ఈ నియోజకవర్గం అగ్రకులాల ఆధిపత్య కబంధహస్తాల్లో ఇన్నాళ్లు కొనసాగుతుంది. సుమారు 90 శాతం ఉన్న బహుజనుల మధ్య అనైక్యతను రెచ్చగొడుతూ కులాల, మతాల మధ్య చిచ్చుపెడుతూ విభజించి పాలిస్తున్నారు. అంతేకాకుండా ఎన్నికల వేళ ఓట్ల కోసం ధనం, మద్యం, ఉచితాలు, బహుమతులు,తాయిలాల పేరుతో మెజారిటీ ఓట్లను కొల్లగొడుతూ స్వాతంత్య్రం వచ్చిననాటి నుండి అగ్రకులాల వారు చట్టసభలో కూర్చుంటున్నారు. మెజార్టీ జనాభా అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా అన్నిపార్టీలు వ్యవహరిస్తున్నాయి. ఈ ఉపఎన్నికలో ఏ ఒక్క ప్రధాన పార్టీ కూడా బహుజనులకు అవకాశంఇవ్వడం లేదు. అగ్రకులాలకు ఓట్లు వేసే అనామకులుగా బహుజనులు భావిస్తున్నారు. నేడు ఉప ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యంలోని బహుళపార్టీల వ్యవస్థలో ప్రజాభివృద్ధి కోసం పార్టీలు మారుతున్నామని బూటకపు మాటలతో వారి వారి వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాల ప్రతిష్టగా భావించి మధ్యంతరంగా ఉప ఎన్నికలకు సిద్ధపడ్డారు. పార్టీ ఏదైనా, నాయకులు ఎవరైనా అందరూ 'ఎర్ర గురిగింజ నీతి'నే అవలంబిస్తున్నారు. ఎన్నికలు వస్తేగాని ప్రజల సమస్యలు, బాధలు గుర్తుకురావడం లేదు. ఓట్ల వేటలో వాటినే వల్లె వేస్తూ కపట ప్రేమను ప్రకటిస్తారు. ద్వితీయ శ్రేణి నేతలకు డబ్బులు వలవేస్తూ జంపింగ్ జిలానీలుగా మారుస్తున్నారు. కోట్ల ధనం కుమ్మరిస్తూ రణక్షేత్రంగా మారుస్తున్నారు. అప్యాయంగా కలిసి ఉండే ప్రజలు తోపులాటలు, ఘర్షణలు, కక్షలతో వీడు ఆ పార్టీవాడు, వాడు ఈ పార్టీ వాడని విభజన రేఖలు సృష్టించుకుని గొడవపడుతున్నారు. మరోవైపు ఈ నియోజకవర్గంలో ఎక్కువ శాతం ఓట్లు కలిగిన పద్మశాలి, యాదవ, గౌడ కులాలను కులసంఘాల పేరుతో విందులు నజరానాలతో ఆశల వల వేస్తున్నారు. ఒకరిని మించి ఒకరు ఎత్తులు, జిత్తులు వేస్తూ చిత్తు చేస్తున్నారు. బహురూపుల వేషాలు, మాటలతో మునుగోడు ప్రజలతో మైండ్‌గేమ్ (మానసిక క్రీడ) మొదలెట్టారు. ఇది ప్రజల కోసమా! వారి స్వార్థ ప్రయోజనాల కోసమా! అనేది విచక్షణతో ఆలోచించాలి ఓటరు మహాశయులు. మునుగోడులో తాజా గణాంకాల ప్రకారం మొత్తం ఓటర్లు రెండు లక్షల 41వేల 367 కాగా, పురుషులు ఒక లక్ష 21వేల 501, స్త్రీలు ఒక లక్ష 19వేల 859గా నమోదు అయినారు. ఇందులో బోగస్ ఓట్లుఎన్ని ఉన్నాయో! ఏ పార్టీ వాటా ఎంతో ఓటింగ్ తర్వాత తెలుస్తుంది.

ఇవన్నీ పార్టీలు, నాయకులు ఆడే ఓటు గేమ్‌గానే విశ్లేషకులు భావిస్తున్నారు. 'ఏరు దాటాక బోడ మల్లయ్య' అనే తీరుగా వ్యవహరిస్తున్నారు. ఉపఎన్నిక అనేది ఏదో ప్రత్యేక అసాధారణ పరిస్థితుల్లో వస్తే ఆహ్వానించక తప్పదు. వ్యక్తుల, పార్టీల స్వార్థ ప్రయోజనాల కోసం మధ్యంతరంగా ఉపఎన్నికలకు పాల్పడుతున్నారు.ఓటర్లు ఓట్ల ద్వారా ఐదేళ్ల ఆయుష్షు పోస్తే, ఆయా నియోజకవర్గాలకు ప్రజలకు అభివృద్ధి చేయమని,కంటికి రెప్పలా కాపాడుకోవాలనే దాన్ని విస్మరించి స్వార్థ అనైతిక రాజకీయ క్రీడకు వేదికగా ఉప ఎన్నికలను మార్చుతున్నారు. గతంలో దుబ్బాక, హుజూరాబాదు, నేడు మునుగోడు ఉప ఎన్నికలు ఆయా నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షించినవి కావు. దుబ్బాక, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో గతంలో ఇచ్చిన ఉపఎన్నికల హామీలన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగానే ఉన్నాయి. పార్టీల స్వార్థ ప్రయోజనాలు తీరినాయి కానీ ప్రజలపై భారం తప్పలేదు.త్వరలో ఎలాగూ శాసనసభ సాధారణ ఎన్నికలు జరగాల్సి ఉండగా




మునుగోడు నియోజకవర్గం ప్రజలపైన ఉపఎన్నికల పిడుగు పడింది. కాదుకాదు పార్టీ నాయకులే వేసినారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడడం భావ్యమా! పారదర్శకంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో విఫలమవుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ధనం, మద్యం, ఉచితాలతో అరచేతిలో స్వర్గం చూపుతూ ఓటర్లను మభ్యపెడుతున్న అన్నిపార్టీల, నాయకులు ఆగడాలకు అంతులేకుండాపోతుంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా రాజ్యాంగం స్వయం ప్రతిపత్తి కల్పించిన సంస్థలను దుర్వినియోగం చేస్తూనే ఉంది. పేరుకే ప్రజాస్వామ్యం ఎన్నికల్లో అంతా ధనస్వామ్యమే చెలామణి అవుతుంది. దీనికి అన్ని పార్టీలు నాయకులు బాధ్యులే. బాధ్యత వహించాల్సిందే. రాబోయే మునుగోడు ఉపఎన్నిక తీర్పుతో ఓ పార్టీ అధికారం మాదే అని, మరో పార్టీ వారు జాతీయ పార్టీకి బహుమానమని,సెక్యులరిస్టులకు మేమే పేటెంట్లమని, ఇంకో పార్టీవారు మెజార్టీ ప్రజల భావజాలానికి పేటెంటు మాదే అని ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. ఇక్కడ చెప్పొచ్చే విషయమేమంటే? నియోజకవర్గ ప్రజల సమస్యలు, బాధలు వారి ఆకాంక్షలు ఈ ఉపఎన్నికల్లో చర్చించకుండా పక్కదారి పట్టిస్తున్నారు. మరోవైపు ఎన్నికల్లో నేడు ప్రధాన రాజకీయ పార్టీలు నిలబెట్టింది ఒకే ధనిక సామాజిక ఉన్నతవర్గం వారినే. మెజార్టీ ప్రజలైన బహుజనులను ఏ ఒక్కపార్టీ అభ్యర్థిగా నిలపలేదు. ప్రజల ముందు మాత్రం గెలుపు గుర్రాలంటూ చిలుక పలుకులు పలుకుతున్నారు. ఓట్ల కోసం మాత్రం అనైతికంగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు. ప్రజాధనాన్ని ఖాజేసేవారు. వీరిలో అంతర్గతంగా ఉన్న ఐక్యతను బహుజనులు గ్రహించాలి. వీరి వ్యక్తిగత, స్వార్థ ప్రయోజనాలు పార్టీల ఆధిపత్య ధోరణులకు ఆటస్థలంగా చేస్తూ ఉప ఎన్నికలను తెస్తూ ప్రజాస్వామ్యాన్ని నడమంతరాన ఖూనీ చేస్తున్నారు. విడ్డూరం ఏందంటే ఓటర్ మహాశయుడు తన ఓటుతో వీరికి ఐదేళ్ల ఆయుష్షు పోస్తే ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని ఇంతదారుణంగా అపహాస్యం చేస్తూ ఇది అభివృద్ధి కోసం, ప్రజల కోసం అంటూ మాయమాటలతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. అంతెందుకు నేటికీ పార్టీల్లో అగ్రకుల ఆధిపత్యం కొనసాగుతుంది. రాజరికంలోనూ నేడు కూడా ప్రజాస్వామ్యంలో రూపం మారి చెలామణి అవుతూనే ఉంది. పార్టీలు, నాయకులు ప్రజలకు ఏం చేయకపోయినా అండగా ఉంటారనుకుంటున్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోయినా నెత్తినెత్తుకొని ఊరేగుతారు అనుకుంటున్నారు.ఎందుకంటే నేతలదంతా ఒకే కులం,ఒకే మతం.అందరూ 'ఆ తాను ముక్కలే' అదే ప్రజాధనాన్ని దోచుకుని దాచుకోవడంలో ఆరితేరినారు. అందరిది ఇందులో అందవేసిన చేయే. ప్రజలను కులాలు, మతాల పేరుతో అజ్ఞానంలో మూఢ త్వంతో తన్నుకు చచ్చేలా చేయడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. ప్రజలకు గానుగెద్దులా కండ్లకు గంతలు కట్టడం పరిపాటిగా మారింది. 75 ఏళ్ల స్వాతంత్య్ర వజ్రోత్సవాలు దేశంలో జరుపు కున్నాం కానీ ఆకలి, పేదరికం, రైతుల ఆత్మహత్యలు, మహిళా రిజర్వేషన్లు, స్వేచ్ఛ, సమానత్వం, రాజకీయ, ఆర్థిక,సామాజిక సమానత్వం అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. అధికారం,దేశ సంపద, కొన్ని ధనిక అగ్రవర్ణాల కులాల చేతుల్లోనే బంధీ కాబడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు కల్పించిన నియోజకవర్గాల్లో మాత్రమే వారికి ప్రాతి నిధ్యం తప్ప వేరేచోట్ల అన్ని పార్టీల్లో అగ్రవర్ణాలదే పెత్తనం చెలామణి అవుతుంది. ఈ ఉప ఎన్నికల ఓటింగ్ నాటికి ఎన్ని చిత్రాలు ఎన్ని ఘర్షణలు తలెత్తినా అన్నింటిని చిత్తుచేస్తూ ఓటర్ మహాశయుడు మటన్ ముక్క, మందు, మనీ మాయలో పడకుండా ఎక్కడికక్కడ వివేకంతో గతంలోని ఈ గడ్డపోరాటాల వారసత్వ స్ఫూర్తితో చైతన్యవంతులై పార్టీల కుతంత్రాలను కట్టడిచేస్తూ కూడబలుక్కునే తోడు దొంగల బాగోతాన్ని బద్దలు కొడుతూ ముందుకు వెళితే ఏ గోడు ఉండదు. అంబేద్కర్ అందించిన ఓటు వజ్రాయుధంతో మరెక్కడా మరో ఉప ఎన్నికలు పునరావృతం కాకుండా సరైన నిర్ణయంతో పార్టీలకు నాయకులకు వణుకుపుట్టేలా చరిత్రను తిరగరాయండి. ●

# మహిళా ఖైదీల హక్కులకు రక్షణ ఏది!

ఎం. సుమన్‌గౌడ్

పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధి ధ్యేయంగా అన్నిసంస్థల అభివృద్ధి జరిగేలా ప్రభుత్వం పనిచేయాలి. కానీ తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి ఆదాయం ఇవ్వడమేకానీ అభివృద్ధికి దూరంగా ఉంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కేవలం మహిళలకు స్పెషల్ జైలు ఒకటి మాత్రమే ఉంది. అన్ని జిల్లా జైలులో పురుషులతో పాటే మహిళా జైళ్లు కలిగి ఉన్నాయి. వాటికి పురుషులే అధికారులుగా ఉండడం వలన వారి కిందనే మహిళా సిబ్బంది పనిచేయాలి. పురుష అధికారుల కింద పనిచేయడం మహిళలకు ఇబ్బందికరమే. మహిళాఖైదీలకు పురుష ఖైదీలకు ఒక్కరే డాక్టర్‌గా ఉండడం వలన అది ఇబ్బందికరం. మహిళలకు అనేక ఆరోగ్యసమస్యలు ఉంటాయి. ఇతర సమస్యలు అన్నీ మహిళా ఖైదీలు సమస్యలను పురుష అధికారులకు చెప్పలేరు. వారు పొందవలసిన హక్కులు పూర్తిస్థాయిలో పొందలేకపోతున్నారు. అదే మహిళా జైలుకి మహిళలే అధికారులుగా ఉంటే సాటి మహిళగా అన్ని సమస్యలు అర్థం చేసుకొని వారికి పూర్తి న్యాయం చేయవచ్చు. దానికి అనుగుణంగా మహిళా సిబ్బందిని నియమించి మహిళా జైలు నడపాలి. అనేక మంది మహిళా ఖైదీలువారి సమస్యలు పురుషఅధికారులకు చెప్పుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ప్రతి మహిళా జైలుకి ఒక మహిళా అధికారి, ఒక మహిళా డాక్టర్ ఒక సైకాలజిస్ట్‌ను నియమించి ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో వారి హక్కులను పొందేలా చూడాలి. ఎన్నో సార్లు ప్రముఖ వ్యక్తులు వివిధ సందర్భాలలో అరెస్టయి జైలు జీవితం గడిపిన వారు పురుషులు అధికారులు సిబ్బంది మహిళ బ్యారక్లోకు వస్తున్నారు. రక్షణ లేదు అని పత్రికల మీడియా



ముందు చెప్పినా సమస్యను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం. వరంగల్ సెంట్రల్ జైలులో మహిళా స్పెషల్ జైలు ప్రతిపాదన వచ్చినా దానిని కూల్చివేసి ఇంతవరకు ముగ్గు కూడా పోయలేదు. నిర్మాణ జరగలేదు. అక్కడి మహిళా ఖైదీలను సిబ్బందిని హైదరాబాద్, దూర ప్రాంతాలకు తరలించారు. అన్నింటికీ దూరంతో ఇబ్బందిపడుతున్న సందర్భాలు ఉన్న నిజామాబాద్ సంగారెడ్డి సెంట్రల్ జైల్ ప్రతిపాదన ఉన్నా నిజామాబాద్‌లో అన్ని సౌకర్యాలు ఉన్నా జైలు సెంట్రల్ జైలుకు అనుమతి ఇచ్చి మహిళలకి ప్రత్యేక జైలు ఏర్పాటు చేయాలి. మహిళా అధికారులను మహిళా సిబ్బందిని నియమించాలి. మహిళలకు ప్రత్యేక జైళ్లు ఏర్పాటు చేయడం వలన మహిళా అధికారి ఉంటుంది. కాబట్టి వారి సమస్యలు అన్ని చెప్పుకోవడానికి మహిళగా వారి సమస్యలు తీర్చడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మహిళ వృత్తి నైపుణ్యం వారికి ఆశ్రమలో శిక్ష అనుభవించిన తరువాత బయటకి వస్తే సమాజంలో తమ స్వశక్తితో సంపాదన చేసుకునేలా వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు, కుట్టుమిషన్ ఇంకా అనేకరకాల శిక్షణఇచ్చి వారికి నైపుణ్యం పెంపొందిస్తే తన స్వశక్తితో బయట సమాజంలో బతకడానికి సులభం అవుతుంది. హైదరాబాద్‌లో తప్ప మిగతా అన్ని చోట్ల పురుషులతో పాటే వాటి పక్కనే మహిళలకు ప్రత్యేక బ్యారక్‌లు పెట్టి మహిళా ఖైదీలను ఉంచుతున్నారు. వాటికి పురుషులే అధికారులుగా ఉన్నారు. మహిళా జైళ్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే మహిళా అధికారిగా చేస్తారు. ప్రమోషన్స్ కూడా తొందరగా వచ్చే అవకాశాలు ఉంటాయి. సిబ్బందికి కూడా పోస్టులు పెరిగి ప్రమోషన్స్ తొందరగా వస్తాయి.మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి అని చట్టాలు చెబుతున్నాయి. ప్రభుత్వం అన్ని విధాల ఆలోచన చేసి వారికి తగిన న్యాయం చేయాలి. ●

# హింసాత్మకంగా హిజాబ్ వ్యతిరేక నిరసనలు

బుర్ర మధుసూదన్ రెడ్డి

ఇరవై రెండేళ్ల కుర్దిష్‌స్థాన్ ప్రాంత యువతి 'మహసా అమిని' సెప్టెంబర్ 16,2022న టెహరాన్ పోలీస్ కస్టడీలో మరణించిన వార్త విన్న ఇరానీ మహిళా లోకం గళమెత్తి పలుపట్టణ వీధుల్లో ముస్లిం సంప్రదాయ ఛాందసవాద ప్రభుత్వానికి వ్యతిరేక ఉద్యమాలను తీవ్రతరం చేయడంతో పలువురి ప్రాణాలు గాలిలో కలవడం జరిగింది. గత నెల మహసా అమిని ఇరాన్ రాజధాని టెహ్రాన్ నగరంలో ముస్లిం సంప్రదాయ దుస్తువులతో హిజాబ్ సరిగ్గా ధరించలేదనే చిన్న కారణంతో ఆ దేశ 'మొరాలిటీ పోలీస్' విభాగం కస్టడీలోకి తీసుకొన్న పిదప మూడు రోజులు కోమాలోకి వెళ్లి చివరకు 16 సెప్టెంబర్‌న ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచింది. ఇబ్రహీమ్ రైసీ అధ్యక్షుడిగా నడుస్తున్న ఇరాన్ ప్రభుత్వం గత 15ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన మొరాలిటీ పోలీస్ (గస్ట్ -ఈ- ఆశబ్) విభాగంలోని మహిళా పోలీసులు మహానగరాల్లో గస్తీ తిరుగుతూ సంప్రదాయ ఛాందస వస్త్రాధారణ, హిజాబ్ నియమాలను మహిళలు కఠినంగా పాటించేలా విధులను నిర్వహిస్తున్నారు. నగరాల్లో హిజాబ్‌ను పాటించని మహిళలకు అవగాహన కల్పించడం, హద్దుమీర వద్దంటూ హెచ్చరికలు చేయడం, దుస్తువులు వేసుకునే పద్ధతులను వివరించడం జరుగుతోంది. మహసా అమిని అనే యువతి హిజాబ్‌ను సరిగ్గా ధరించలేదని, టైట్ దుస్తువులు ధరించిందన్న ఆరోపణలతో మొరాలిటీ పోలీసులు అరెస్టు చేయడం, కస్టడీలో మూడు రోజులు ఉన్న తరువాత గుండె పోటుతో మరణించడం జరిగిందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయాన్ని నమ్మని ఇరాన్ ప్రజలు, ముఖ్యంగా మహిళలు హిజాబ్ వ్యతిరేక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ తీవ్రతరం చేశారు. ఈ ఉద్యమానికి ప్రపంచ దేశాల పౌరులు, మహిళలు తమ సంఘీభావాన్ని తెలపడం ఉప్పెనలా మొదలైంది. మహసా అమిని మరణంతో మొదలైన హిజాబ్ వ్యతిరేక మహిళా ఉద్య మాలు వీధుల్లో చెలరేగడం, ఇరాన్ పోలీసులు అమానవీయంగా అణచివేయడం, అరెస్టులు చేయడం, జైలులో వేయడం జరుగు తోంది. మహసా అమిని మరణానికి వ్యతిరేకంగా ఇటీవల టెహ్రాన్ నగర వీధుల్లో హిజాబ్ వ్యతిరేక గళాలను వినిపిస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేయడం చూశాం. 1979 తరువాత ఇలాంటి భారీ ఉద్యమం జరగడం ఇదే మొదటిసారి అని తెలుస్తు న్నది. ఈ మహిళా ఉద్యమంలో మహిళలు హిజాబ్ మాస్కులను కాల్చడం, బోడిగుండు చేసుకోవడం, పొట్టి దుస్తువులు (బికినీ) ధరించడం జరిగింది. ఖురాన్ బోధనల ప్రకారం పబ్లిక్ ప్లేసుల్లో మహిళలు వదులు దుస్తువులను, కాళ్లు, చేతులు, కప్పేలా ధరించడం, హిజాబ్ విధిగా వినియోగించడం నేటి ఛాందసవాద ఇబ్రహీమ్ రైసీ ప్రభుత్వం కఠిన నిబంధనల అమలుకు మోరల్ పోలీసు



విభాగాన్ని ఏర్పాటు చేసి కట్టడి చేస్తూ వస్తున్నది. మహసా అమిని ప్రాంతమైన కుర్దిస్థాన్‌లో హిజాబ్ వ్యతిరేక ఉద్యమాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. ఇరాన్‌లోని 46 ప్రధాన పట్టణాల్లో మహిళా ఆందోళనలు, హింసాత్మక ఘటనలు, పోలీసులు, సైన్యం కాల్పులతో అణచివేయడం ఏకకాలంలో జరుగుతోంది. 'నా దేహం నా ఇష్టం' మహిళా స్వేచ్ఛ, మహిళలు -జీవితం- స్వేచ్ఛ, నిరంకుశ పాలకులు మరణించాలి' అంటూ నియంత ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు కలిగిన ప్లెకార్డులు ధరించి మహిళా లోకం చూపిస్తున్న తెగువ, ధైర్యం ఉద్యమాలకు ఊపిరిపోస్తున్నాయి. ఇరానీ ఫుట్‌బాల్ క్రీడాకారుడు అలీ కరామీ, ప్రముఖ నటులు పాంటీ బెహరామ్, మాజీ ఇరానీ అధ్యక్షుడు మహమ్మద్ కటామీ, నోయిడా మహిళలు (బోడిగుండు చేసుకొని), బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా, బరాక్ ఒబామా దంపతులు లాంటి పలువురు ప్రముఖులు ఈ ఉద్యమానికి గళాలు కలపడంతో వీధులు నినాదాలతో మార్మోగుతున్నాయి. ఇరానియన్ నటి ఇల్నాజ్ నరోజీ మహిళా ఉద్యమానికి సంఘీ భావంగా హిజాబ్‌ను తొలగించుకోవడంతోపాటు బికినీ ధరించి తన వ్యతిరేకతను వ్యక్తం చేయడం చర్చనీయాంశం అయింది. గత కొన్ని రోజులుగా వందకుపైగా పోలీసులు, పౌరులు ఈ ఉద్యమంలో చనిపోవడం, ప్రభుత్వ కార్యాలయాలు అగ్గిపాలవడం జరిగింది. హిజాబ్ వ్యతిరేక ఉద్యమానికి వ్యతిరేకంగా ప్రభుత్వ సౌజన్యంతో హిజాబ్‌ను సమర్థిస్తూ కూడా ప్రదర్శనలు జరుగు తున్నాయి. ఇరాన్ నగరాల్లో నిర్వహించిన సర్వేలో 72 శాతం మహిళలు హిజాబ్‌ను వ్యతిరేకించడం, 15శాతం మాత్రమే సమర్థించడం గమనించారు. కరుడుగట్టిన సంప్రదాయ ఛాందస వాది ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీమ్ రైసీ వ్యక్తిగతంగా హిజాబ్, మహిళా దుస్తుల నియమాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న విషయం మనకు విదితమే. ప్రపంచవ్యాప్తంగా పలువురు హిజాబ్ సంప్రదాయాన్ని వ్యతిరేకిస్తూ తలనీలాలు ఇవ్వడం, నియమాలకు విరుద్ధంగా డ్రస్సులు ధరించడం కొనసాగుతోంది. సంప్రదాయాలు సౌలభ్యం కోసమని, దుస్తువులు ఆరోగ్య పరిరక్షణకని, మతబోధనలు పౌరుల సుఖమయ జీవనానికని, మతగ్రంథాలు జీవన మార్గాలను చూపడానికని మానవాళి నమ్మాలి. మతం ముసుగులో ఛాందస భావాలకు చరమగీతం పాడాలని, మారుతున్న కాలంతోపాటు మానవ జీవనశైలిలో మార్పులను అంగీకరించాలని తెలుసుకుందాం. డిజిటల్ యుగంలో వేషధారణ వ్యక్తిగతమని, అసభ్యతకు తావులేని దుస్తువులు ధరించడం మహిళల హక్కు అని నమ్ముదాం. ఇరాన్‌లో మహిళలకు సమాన హక్కులు లేవనే విషయం నేటి ప్రపంచ సమాజానికి నమ్మశక్యంగా లేదు. లింగ వివక్ష లేని మానవ సమాజం నిర్మితం కావాలని, పురుషులకు సమానంగా స్త్రీలకు కూడా మానవ హక్కులు కల్పించబడాలని కోరుకుందాం. మహిళాలోకాన్ని మర్యాదగా చూసుకుందాం. ●

# బోధనా సామర్థ్యాలను పెంపొందించుకోవాలి



అయినవిల్లి, అక్టోబర్18 ( ప్రభాత వార్త ) : ఉపాధ్యాయులు బోధన సామర్థ్యాలను పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి జెవి కనకదుర్గ అన్నారు.మండల విద్యా శాఖ కార్యాలయంలో సోమవారం టీచింగ్ ఎట్ ద రైట్ లెవెల్ అనే అంశంపై నాలుగు రోజుల పాటు శిక్షణ కార్యక్రమంలో ఆమే పాల్గొని మాట్లాడారు. తెలుగు, గణిత సామర్థ్యాల పెంపుపై శిక్షణ ఉంటుందన్నారు. పాఠశాలలు మూతపడకుండా రెండు బృందాలుగా విడదీసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలతో పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో 3,4,5, తరగతులు బోధించే ఉపాధ్యాయులకు విద్యాశాఖ , సమగ్ర శిక్ష అభియాన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మొదటి విడత నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మీ వండు ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్యాతిధిగా పాల్గొన్న జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మమైన విద్య అందించాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ శిక్షణాలో 49 మంది ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తాడి శ్రీ వెంకటాచార్యులు ,రిసోర్స్ పర్సన్స్ ఎ కొండలరావు , ఎస్ ఎన్ వి ఆర్ కుమార్ , సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందించిన సీఎం జగన్ ప్రజల మనసులను గెలుచుకున్న జగన్ ప్రభుత్వం

## - ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

రావులపాలెం, అక్టోబర్ 18, ( ప్రభాత వార్త ) : అధికారంలోకి వచ్చిన గత మూడున్నర ఏళ్లలో సిఎం జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను అన్ని వర్గాలకు అందించి ప్రజల మనసులను గెలుచుకుందని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన మండల కేంద్రం రావులపాలెంలోని రావి చెట్టు బడి వద్ద నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రి లక్ష్మి వెంకట నాగదేవి, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, వైస్ ఎంపీపీ బొక్కా ప్రసాద్, మాజీ



జెడ్పీటీసీ సాకా ప్రసన్నకుమార్, ఎంపీడీవో జి.రాజేంద్రప్రసాద్, తహశీల్దార్ వి.వి.వి. సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి ఎల్. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై వ్యతిరేకతతోనే టిడిపిలోకి చేరికలు

గండేపల్లి అక్టోబర్ 18 (ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకతతోనే టిడిపి పార్టీ లోనికి చేరుతున్నారని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బిట్రా లచ్చయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు తెలగ రెడ్డి భద్రరావు ఆధ్వర్యంలో మండల మాజీ అధ్యక్షురాలి భర్త అత్తి సత్యనారాయణ,రావిపాటి వెంకటరావులు తమ అనుచరగణంతో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి నెహ్రూ, నవీన్ లు పార్టీ కండువాలు వేసి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహన్ రావు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, దిడ్డి చిన్నశ్రీను,తదితరులు పాల్గొన్నారు.



# వరిలో తెగుళ్లు నివారణకు చర్యలు చేపట్టాలి..

## మండల వ్యవసాయాధికారి రమేష్ నాయుడు

రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త : వరిపంట చిరుపొట్ట దశలో వెన్ను బయటకు వస్తున్న సమయంలో వరిలో తగినంత కాంతి నీటి యాజమాన్య పద్ధతులను పాటించడం వల్ల రైతులు అధిక దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి. రమేష్ నాయుడు తెలియజేస్తున్నారు. అధికంగా వర్షాలు పడుతూ ఉండటం వలన, ముఖ్యంగా రెండు ప్రధాన తెగుళ్లలో :అగ్గి తెగులు, పొట్ట తెగుళ్ల బాగా ఉధృతంగా వ్యాపిస్తాయని అన్నారు అదే విధంగా అధిక తేమ కూడిన వాతావరణం ఆకారంలేని పెద్ద పెద్ద గోధుమ రంగు వర్ణంలో పొటాకు దగ్గర మచ్చలు కనిపిస్తాయని తెలిపారు. దీనిని పొట్టకుళ్లు తెగులు అంటారు. తెగుళ్ల నివారణకు సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ను కాని తనను కాని సంప్రదించాలని అన్నారు..



# మూడు రాజధానులు వద్దు...ఒక రాజధానే ముద్దు..

## అమరావతి రైతుల పాదయాత్రలో పాల్గొన్న జనసైనికులు..

అంబాజీపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త : మూడు రాజధానులు వద్దు...ఒక రాజధానే ముద్దు.. అంటూ అమరావతి రైతుల చేపట్టిన పాదయాత్రలో అంబాజీపేట మండల జనసైనికులు మంగళవారం పాల్గొన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ పిలుపుతో ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో అమరావతి రైతులకు మద్దతుగా రాజమహేంద్రవరం పేపర్ మిల్లు నుండి ప్రారంభమైన రైతుల పాదయాత్రలో జన సైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పి. గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులకు బాసటగా నిలిచారు. ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పి.గన్నవరం నియోజకవర్గంలోని అంబాజీపేట మండల జనసై నికులు దొమ్మేటి సాయికృష్ణ, పితాని రామకృష్ణ, కొప్పినీడి సాయి సూర్య, ఎన్ బ్రహ్మాజీ,



అరిగేల సూరిబాబు, కొర్లపాటి వెంకటేశ్వరరావు, మంచాల నోకేష్,తోట బాబి తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ పుట్టినరోజున నిరుపేదలకు అన్నదానం

గండేపల్లి అక్టోబర్ 18 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం మల్లేపల్లిలో ఆంజనేయ స్వామి గుడి వద్ద రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు హాజరై ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేయించి పేదలకు అన్నదానం నిర్వహించారు. గండేపల్లి ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.సీనియర్ నాయకులు బిట్రా లచ్చయ్య ఇంటివద్ద కేక్ కటింగ్ చేశారు.ప్రతీ గ్రామంలోను టిడిపి నాయకులు నెహ్రూ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు తెలగరెడ్డి భద్రరావు, కాటేపల్లి భద్రరావు, దిడ్డి చిన్న శ్రీను, చింతపల్లి వీరభద్రరావు, కొల్లి త్రిమూర్తులు, తెలగరెడ్డి ప్రకాశరావు, తలారి



శివ, తణుకు దుర్గారావు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# జెడ్డంగిలో క్వారీ అనుమతులకై గ్రామసభ

రాజవొమ్మంగి, అక్టోబర్ 18, ప్రభాతవార్త : 516 ఈ జాతీయ రహదారి నిర్మాణంలో మెటల్ కోసం జెడ్డంగి గ్రామంలో సర్వే నెంబరు 158 లో ఉన్న రెవెన్యూ కొండను క్వారీగా వినియోగించడానికి అనంతపూర్ కు చెందిన రమాకాంత్ కృష్ణా నాయక్ అర్జీ చేసుకోవడంపై మంగళవారం జెడ్డంగి సచివాలయం వద్ద సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన గ్రామసభ జరిగింది క్వారీ పనుల వల్ల 20 మంది రైతులు పొలాలకు నష్టం వాటిల్లుతుండగా మరో 20 మంది వాళ్లకు కూడా తీవ్రనష్టం జరుగుతున్నదని ఫలసాయాన్ని ఇచ్చే జీడి మామిడి తోటలకు నష్టం జరుగుతుందని వూరా పాపారావు, కామేశ్వరరావు, వీర్రాజు, ఊర నానాజీలు వెల్లడించారు. తోటలను పరిశీలించి పరిహారం పెంచుతామని కాంట్రాక్టర్ జి.సతీష్ అన్నారు. 1/70 చట్టానికి వ్యతిరేకంగా క్వారీ త్రవ్వకాలను వ్యతిరేకిస్తున్నట్లు గిరిజన సంఘం నాయకులు తెడ్ల అబ్బాయి అన్నారు. రోడ్డు నిర్మాణంలో ఈ ప్రాంతంలో వారికి జీవన ఉపాధి కల్పించాలని తెడ్ల రాంబాబు అన్నారు.



శివాలయానికి రహదారి నిర్మాణం చేయాలని గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, వైస్సార్సీపీ మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ , గణజాల తాతారావు, జడ్పిటిసి వడుగుల జ్యోతి, రేంజర్ ఎం.అబ్బాయిదొర, ఎంపీటీసీ కానేం అచ్చియమ్మ, సర్పంచ్ లోతా దుర్గ, వీఆర్వో నానాజీ కార్యదర్శి పావని, మఠం సత్తిబాబు, టి. రాజేష్,పి. నాగరాజు, లక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు

## 400 మందికి ఉచిత వైద్య సేవలు. . 200 మంది పేదలకు చీరలు స్వీట్ పంపిణీ

గోకవరం అక్టోబర్ 18 ప్రభాత.వార్త : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ 71వ పుట్టినరోజు వేడుకలను మండలంలో నాయకులు కార్యకర్తలు పండుగుల జరుపుకున్నారు. మండలంలో ఎక్కడ చూసినా జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలే ప్రజల్ని ఆశ్చర్యపరిచాయి. అంతేకాక ఆయనంటే బాగా అభిమానించేవాళ్లు ఆయన పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు మరిన్ని సేవలను అందించారు. టిడిపి సీనియర్ నాయకుడైన రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీపీ ఈది అశోక్ ఆధ్వర్యంలో పైలా శ్రీనివాస్ గృహంలో. పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో జ్యోతుల దేవినవీన్ కేక్ కట్ చేసి నాయకులతో జ్యోతుల నెహ్రూ కు శుభాకాంక్షలు తెలిపారు, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసు బాబు జ్యోతుల నెహ్రూకు దేవుడు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలంటూ.. ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు 400 మంది కి రాజమండ్రి వారి తోలత్ మొమోరియల్ మల్టీ స్పెషలిస్ట్ ఆస్పటల్ వారిచే ఐదుగురు డాక్టర్ల తో అన్ని వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. జ్యోతుల నెహ్రూ కోడలు జ్యోతుల దేవినవీన్ , పాలూరి బోసుబాబు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ బోసు బాబు కరోనా సమయంలో కూడా నిరుపేదలకు ఎన్నో సహాయాలు అందించారంటూ పాలూరి బోసు ని అభినందించారు, అనంతరం కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జ్యోతుల నెహ్రూ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, తదుపరి అంబేద్కర్ వీధిలో రాష్ట్ర ఎస్సీసీఎల్ కార్యదర్శి గునిపే భరత్. ఆధ్వర్యంలో ఇంటి వద్ద జ్యోతుల దేవి నవీన్. కేకు కట్ చేసి సుమారుగా 200 మంది పేద మహిళలకు చీరలు. స్వీట్లు పంపిణీ చేశారు.. జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా. పేద మహిళలకుచీరలో స్వీట్లు పంచడం చాలాసంతోషంగా. ఉందని.గునిపే భరత్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు,



# పార్లమెంటు సభ్యురాలు అనురాధ పుట్టినరోజు వేడుకలు..



అంబాజీపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త : అమలాపురం పార్లమెంటు సభ్యురాలు చింతా అనురాధ పుట్టినరోజును మాచవరంలో వైఎస్సార్సీపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు కేకును కోచి అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా మండల వైసిపి శ్రేణులు ఎంపీ అనురాధకు చరవాణి ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్,పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి నాగవరపు నాగరాజు, నాయకులు మట్టపర్తి బాలాజీ, మట్టపర్తి హరి, ఉందుర్తి నాగబాబు, సూదాబత్తుల రాము, మైలా ఆనందరావు,చింతపల్లి వెంకటేశ్వరరావు, వాసర్ల మరిడి,కుసుమ శ్రీను, కోట సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 5వ తేదీన పంచ భూత లింగాల యాత్ర

## - రావులపాలెం నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సు - నాలుగు రోజుల యాత్రకు టికెట్ రూ.3500

రావులపాలెం, అక్టోబర్ 18, (ప్రభాత వార్త) : పవిత్ర కార్తీక మాసంలో భక్తులు పంచభూత లింగాలను దర్శించుకునే విధంగా ఏపిఎస్ ఆర్టీసీ రావులపాలెం డిపో నుంచి నవంబర్ 5వ తేదీన ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ కె.డి.ఎం.ఎస్.కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నవంబర్ 5 తేది సాయంత్రం 5 గంటలకు రావులపాలెం నుంచి ఈ బస్సు బయలుదేరుతుందని చెప్పారు. ఈ యాత్రలో తమిళనాడులోని 4, ఆంధ్ర ప్రదేశ్ లోని ఒక పంచ భూత లింగాలను భక్తులు దర్శించుకోవచ్చన్నారు. తమిళనాడులోని అరుణాచలం - (తేజో (అగ్ని )లింగం), జంబుకేశ్వర్ (జల లింగం), చిదంబరం (ఆకాశలింగం), కాంచీపురం (పృథ్వి లింగం), ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీకాళహస్తి (వాయు లింగం) మీదుగా నాలుగు రోజుల పాటు ఈ యాత్ర సాగుతుందన్నారు. ఈ నాలుగు రోజులు



టూర్ కు సూపర్ లగ్జరి బస్సు టికెట్ ధర ఒక్కరికి రూ.3500 అని, ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం ఏర్పాటు చేసామని తెలిపారు. మరిన్ని వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ ను (ఫోన్ 7382911871) సంప్రదిచాలని సూచించారు.

# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల పై ఎమ్మెల్యే కన్నబాబు ఫైర్

కాకినాడ రూరల్, అక్టోబర్ 18,(ప్రభాతవార్త) : జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కనీస పరిజ్ఞానం లేకుండా చేసిన వ్యాఖ్యలపై కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రమణయ్యపేట క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ ఇప్పటివరకూ రహస్య ప్రేమాయణం సాగించిన పవన్, చంద్రబాబు లు పెద్దల మధ్య బహిరంగం చేసారనీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నబాబు పవన్ కల్యాణ్, చంద్రబాబులపై దుమ్మెత్తిపోసారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలు పక్క దారి పట్టిస్తూ ప్రతి పక్షాలు రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ సినిమాలో డైలాగ్ లు చెప్పినట్లు రాజకీయాల్లో కుదరవు ఇక్కడ మీకు టచప్ లు ఇచ్చేవారు ఇక్కడ ఎవరూ ఉండరనీ, పవన్ హీరో అనుకుంటున్నాడనీ, కాని జనం దృష్టిలో మీరు జీరోలోగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో నిజమైన హీరో జగన్ ఒక్కడే. అని ,పవన్ హీరో అనుకుంటూ చంద్రబాబుకు చెలికత్తె వేషం వేస్తున్నాడనీ ఎద్దేవా చేసారు. వైసిపిలో కాపులందరూ బ్రహ్మానాయుడుని పాలో అవుతామనీ,నువ్వు మాత్రం చంద్రబాబు నాయుడుని పాలో అవ్వుతున్నావనీ తీవ్రస్థాయిలో ద్వజమెత్తారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# ప్రేమిస్తే చంపేస్తారా...?



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పవన్ కళ్యాణ్ దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసులు మర్డర్‌ను మూడ్రోజుల్లో ఛేదించారు. హతుడు పవన్ కళ్యాణ్‌కు పక్కా ప్లానింగ్ ప్రకారం చంపారని జంగారెడ్డిగూడెం డీఎస్పీ కె.సత్యనారాయణ మంగళవారం విలేఖర్లకు తెలిపారు. జంగారెడ్డిగూడెం మండలం నిమ్మలగూడెంలో హంతకుడు నాగరాజు వెల్డింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన మృతుడు పవన్ కళ్యాణ్‌కు ముందస్తు ప్రణాళిక ప్రకారం శనివారం రాత్రి నా షాపు దగ్గరకు రమ్మని, ఫోన్ ద్వారా చెప్పి పూర్తిగా మందును పట్టించాడు. గొడుగుపేట గ్రామానికి చెందిన శ్యామల అనే యువతితో పవన్ కళ్యాణ్ కారణంగా చనిపోయిందనే కక్షతో వాడిని ఎలాగైనా చంపాలని కక్ష పెట్టుకున్న యువతి తండ్రి, పవన్ కళ్యాణ్ నా దగ్గరే ఉన్నాడు... నా వెల్డింగ్ షాపులో పూర్తిగా మందు తాగి ఉన్నాడు... మీరు వస్తే పవన్ కళ్యాణ్‌ను ఎలాగైనా మర్డర్ చేయవచ్చు త్వరగా వచ్చేయ్ అని మరో వ్యక్తికి నాగరాజు ఫోన్ చేశాడని తెలిపారు. ఫోన్‌చేసిన అరగంటలో వెల్డింగ్ షాపు దగ్గరకు ఒక తాడు తీసుకుని మరో హంతకుడు వచ్చాడు. తెచ్చిన తాడుతో అదే వెల్డింగ్ షాపులో పవన్ కళ్యాణ్ మెడకు నాలుగు రౌండ్లు వేసి చనిపోయేంత వరకు గట్టిగా ఇద్దరు హంతుకులు లాగారని తెలిపారు. సంచిలో మృతదేహాన్ని మూట కట్టుకొని బండిపై ద్వారకాతిరుమల మండలం గొడుగుపేట పొలాల్లోకి హంతకులు మృతదేహాన్ని తీసుకెళ్ళారు. అక్కడ ఖాళీగా ఉన్న ఒక క్వారీ స్థలాన్ని హంతుకులు ఎంచుకున్నారు. తీసి ఉన్న గోతిలో మరో గొయ్యి తీసి శవాన్ని మట్టిలో ఎవరికీ కనబడకుండా పూడ్చిపెట్టి దానిపై వేప చెట్టు కొమ్మలను, రెమ్మలను, మట్టిని వేసి పూడ్చివేశారన్నారు. మృతుడి మోటారు సైకిల్‌ను కాలువ గట్టుపై పెట్టి ఫోన్‌లోని సిమ్‌ను తీసి ఎవరికి అనుమానం రాకుండా ఉండాలని కాల్వలోకి హంతకులు పడేశారని తెలిపారు. చేసిన తప్పుతో భయపడి లక్కవరం పోలీసులకు హంతకులు లొంగిపోయారు. జంగారెడ్డిగూడెం డీఎస్పీ సత్యనారాయణ పర్యవేక్షణలో సీఐ బాలసురేష్‌బాబు, లక్కవరం ఎస్సై దుర్గా మహేశ్వరరావు దర్యాప్తు చేశారు. వీరికి ద్వారకాతిరుమల సర్కిల్, భీమడోలు, చింతలపూడి సీఐలు సహకరించారు. మంగళవారం పవన్ కళ్యాణ్ మృతదేహానికి శవ పరీక్ష నిర్వహించి, మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. నిందితులు ఇద్దరు పోలీసులు అదుపులో ఉన్నారు. వీరితో పాటు మరో ఇద్దరు నిందితులు కూడా ఉన్నట్లుగా పోలీసులకు సమాచారం అందింది. ఆ కోణంలో కూడ దర్యాప్తు చేస్తున్నారు.




## 20న దివ్యాంగులకు ఆర్టీసీ ఉచిత బస్ పాస్‌లు

నిడమర్రు, అక్టోబరు 18, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నిడమర్రు మెయిన్ రోడ్డు కమ్యూనిస్ట్ భవనంలో ఈ నెల 20వ తేది ఉదయం 9 గంటలకు దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లను అందించనున్నట్టు తాడేపల్లిగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ వైఎన్ఎన్.మూర్తి తెలిపారు. మూడేళ్ళ కాలపరిమితితో కూడిన ఉచిత బస్‌పాస్‌లను ఇవ్వనున్నట్టు తెలిపారు. దివ్యాంగులు ఆధార్ కార్డు, సదరమ్ సర్టిఫికెట్, ఒక పాస్‌పోర్టు సైజు ఫొటోతో క్యాంపునకు హాజరు కావాలని కోరారు.

## పోలీసుల అత్యుత్సాహంపై నిరసన

నిడమర్రు, అక్టోబరు 18, ప్రభాతవార్త: విశాఖలో వైసీపీ ప్రభుత్వం జనసేనాని పవన్ కళ్యాణ్‌పై , జనసైనికులపై పోలీసులతో అక్రమ వేధింపులకు గురి చేయడం దారుణమని ఉంగుటూరు నియోజకవర్గ జనసేన వీర మహిళ అంబటి మాధవి విమర్శించారు. ఉంగుటూరు మండలం నారాయణపురం జనసేన కార్యాలయంలో ఆమె విలేఖర్ల సమావేశం నిర్వహించారు. వేధింపులు ఆపకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు మౌనిక, పి.వాసు, పి.వాసు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు చుట్టూ ఐరన్ గడ్డర్స్ ఏర్పాటు

నిడమర్రు, అక్టోబరు 18, ప్రభాతవార్త: నిడమర్రు మండలంలోని మందలపర్రు -బువ్వనపల్లి మధ్య డంపింగ్ యార్డుకు ఐరన్ గడ్డర్స్‌తో గ్యామినేజ్డ్ షీటుతో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పంచాయతీ, మండల పరిషత్ నిధులు రూ.2.50లక్షలు వ్యయంతో ఏర్పాటు చేస్తున్నట్టు ఎంపీడీవో తెలిపారు.

# రైతుల ఆదాయం ఉత్పాధక పెంపుకు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్

## -జిల్లాలో 2022-23లో 11 ఎఫ్‌పీఓలు ఏర్పాటు

ప్రభాతవార్త-ఏలూరు : వ్యవసాయం చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగేందుకు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్(ఎఫ్ పిఓ) దోహదపడతాయని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం నాబార్డ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లాలో ఎప్ పిఓల ఏర్పాటు, ప్రోత్సాహం విషయంపై సంబంధిక అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఉత్పాదక సంస్థలు రైతులకు సహాయ కారిగా ఉంటూ వారి ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా పని చేస్తాయన్నారు. అదే విధంగా మెరుగైన ఉత్పత్తిని నిర్ధారిస్తాయన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను సెంట్రల్ సెక్టార్ స్కీమ్ కింద ఏలూరు జిల్లాలో 11 ఎఫ్ పిఓలు ఏర్పాటవుతాయన్నారు. జిల్లాలో ఎఫ్‌పిఓల ప్రోత్సాహం కోసం సెంట్రల్ సెక్టార్ స్కీమ్ చిన్న మరియు సన్నకారు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎఫ్ పిఓలు సమర్థవంతమైన , ఖర్చుతో కూడుకున్న మరియు స్థిరమైన వనరుల వినియోగం ద్వారా ఉత్పాదకతను పెంచుతాయని మరియు వారి ఉత్పత్తులకు మెరుగైన లిక్విడిటీ, మార్కెట్ అనుసంధానం ద్వారా అధిక రాబడిని పొందుతాయన్నారు. రైతులకు ప్రయోజనం చేకూర్చి వారి ఆదాయాన్ని మెరుగుపరిచే సమిష్టి చర్య ద్వారా స్థిరంగా మారతాయన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఏలూరు జిల్లాలో వివిధ సిబిబిఓఎస్ ల ద్వారా నాబార్డ్ మరియు ఎస్ ఎఫ్ఎసి ద్వారా 11 ఎప్ పిఓల ఏర్పాటును కమిటీ ఆమోదించింది. నాబార్డ్-



డిడిఎం టి అనిల్ కాంత్ మాట్లాడుతూ 16 ఎఫ్ పిఓలు నాబార్డ్ ద్వారా ప్రమోట్ చేయబడి మరియు మద్దతిస్తున్నాయని మరియు 2020 నుండి ఎఫ్ పిఓలు ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం, మార్కెట్‌లకు భరోసా వంటి వివిధ మార్గాల్లో రైతులకు ప్రయోజనం చేకూర్చే కోసం సెంట్రల్ సెక్టార్ స్కీమ్ క్రింద నాబార్డ్ ద్వారా ఏర్పాటు చేయడమైయిందన్నారు. సమావేశంలో ఎల్ డిఎం ఎస్ ఎస్ వెంకటేశ్వర్ రావు , నాబార్డ్-డిడిఎం టి అనిల్ కాంత్, ఉధ్యానశాఖ డిప్యూటీ డైరెక్టర్ బి. పాండు రంగా , మత్స్యశాఖ ఎడి పి. ఈశ్వర్ సాగర్ , పశు సంవర్ధక శాఖ ఎడి పి. సుబ్రహ్మణ్యం, మార్కెటింగ్ శాఖ మహేంద్ర నాథ్ , జిల్లా సహకార ఆడిట్ అధికారి ఎ శ్రీనివాస్ , భీమడోలు ఎఫ్ పిఓ రూపష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశానికి రానున్న పూర్వ వైభవం

నరసాపురం - ప్రభాతవార్త : వైఎస్సార్ పార్టీ అనుసరిస్తున్న అప్రజాస్వామ్య విధానాలకు గ్రామీణ ప్రాంతాల్లోని అభివృద్ధి నోచుకోపోవడానికి ప్రజల్లో ఆ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని అందుకే ఏ గ్రామం వెళ్లినా ప్రజలు తెలుగుదేశం వెంట వస్తున్నారని నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. మండలంలోని గొంది గ్రామంలో ఆయన పార్టీ సమావేశంలో మాట్లాడారు. ప్రతి కార్యకర్త ఆనందించే రోజులు ముఖ్యమంత్రిగా చంద్రబాబును తిరిగి చూడబోయే రోజులు అతి చేరువలోవున్నాయన్నారు. ఆ రోజు కోసం ప్రజలు ఎంతో ఆదుర్దాగా ఎదురుచూస్తున్నారని చంద్రబాబు వస్తే తప్ప రాష్ట్రంలో పరిపాలన అభివృద్ధి గాడిన పడవనే అభిప్రాయం ముక్తకంఠంతో వినబడుతోందన్నారు. రైతులు, రైతు కూలీలు కార్మికులు అందరిలోనూ జగన్ పాలన పట్ల తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. ఈ నియోజకవర్గంలో వరుసగా సార్వా, దాళ్వా, తిరిగి సార్వా పంటలు పోతే పైసా సాయం అందలేదని రైతాంగ కుటుంబాలు అప్పులతో విలవిల్లాడుతున్నాయన్నారు. మాధవాయపాలెం,



కాజ స్లూయిస్ గేటులు మరమ్మత్తులు చేయించకపోవడం వల్ల కోట్లాది రూపాయల ధాన్యం చేతికి రాకుండాపోయిందన్నారు. సంకరపు వెంకటేశ్వర్లు, తిరుమాని అర్జునరావు, ఇబ్బా కేశవ, యర్రంశెట్టి నాగేశ్వరరావు, దేవ చింతయ్య, పెదపాటి శాంతరాజు, శీలబోయిన ఏడుకొండలు, రాంబాబు, యర్రంశెట్టి శేషారావు, నరసింహారావు, పెదపాటి రత్నంరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి

వేలేరుపాడు, అక్టోబర్-18, ప్రభాతవార్త: సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా వేలేరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద కాచారం టేకులపల్లి, పేరంటాలపల్లి గ్రామాలను 41.15.కాంటూర్లో తీసుకొని పోలవరం ముంపు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూ పోలవరం నిర్వాసితులతో ధర్నా జరిపి సచివాలయ కార్యదర్శి గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం పార్టీ జిల్లా నాయకులు పురెం.లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంంథా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్కే గౌస్ మాట్లాడుతూ కాచారం, టేకుపల్లి, కాకిసనూరు, పేరంటాలపల్లి గ్రామాలను 41.15 కాంటూర్లో లేకుండా రెండవ ఫేజ్ 45.72లో. ఉంచడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామని అన్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపు ఈ గ్రామాలు పూర్తిస్థాయిలో మునిగిపోయి నిర్వాసితులకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తున్నాయని జూలైలో వచ్చినటువంటి గోదావరి వరదలు వలన గ్రామాలు ఈనాటి వరకు రహదారి సౌకర్యం లేకుండా బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయని అన్నారు. పౌర జీవనం అస్తవ్యస్తంగా తయారైంది నిత్యావసరాల. అందుబాటులో లేకుండా కొండల్లో గుట్టల్లో చెట్లలో నెలల తరబడి ఈనాటికీ ఇండ్లు నివాసం ఉంటున్న ఇల్లు పడి




పోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం.నుండి డబ్బులు రాలేదు 10 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన ఈనాటికి ఇవ్వకపోవడం నిర్వాసితుల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని . తెలియజేస్తుందని విమర్శించారు. కాచారం వారికి. గుర్రప్ప గూడెం గ్రామములో భూమికి భూమి తీసుకున్న గిరిజన రైతులు అనేక రకాలుగా భూ వివాదాలు నెలకొని స్థానికంగా గుర్రపాగుడెం. ఉన్న కొంత.మంది గ్రామస్తులు వ్యవసాయం చేయకుండా అడ్డు పడటం వలన వీరికి ఇచ్చిన భూమి సాగు చేయలేని స్థితిలో ఉన్నదని ఐటీడీఏ పీఓ కి సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు దరఖాస్తులు ఇచ్చినప్పటికీ సమస్య .పరిష్కారం కాలేదని విమర్శించారు.

# కార్తికమాసంలో బీచ్‌లో ప్రత్యేక ఏర్పాటు

నరసాపురం - ప్రభాతవార్త : కార్తీకమాసంలో మొగల్తూరు మండలంలో పేరుపాలెం బీచ్‌కు వెళ్లే యాత్రికులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సముద్రం లోపలకు ఎవ్వరూ వెళ్లకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సబ్‌కలెక్టర్ ఎం. సూర్యతేజ్ అన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు తదితర అధికారులు పేరుపాలెం బీచ్‌లో కార్తీకమాసంలో తీసుకోవల్సిన చర్యలపై చర్చించారు. ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటుచేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి రహదారిలోనూ బందోబస్తు ఉండాలని సీతారామపురం వరకు ఎన్‌హెచ్ ఉన్నందున వాహనాల వేగాన్ని కూడా కంట్రోల్ చేయాలన్నారు. ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనాల వేగంపై దృష్టిసారించాలన్నారు. బీచ్‌లో వైద్య సహాయం ఉండాలని మంచినీరు ఎక్కడిక్కడే ఏర్పాటుచేయాలన్నారు. రెవెన్యూ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లను ప్రత్యేక డ్యూటీలకు వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా సముద్రంలో ఎటువంటి ప్రాణనష్టం బీచ్‌లో జరగకుండా చాలా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య ఏర్పాట్లు మౌళిక సదుపాయాలపై ప్రసాదరాజు చర్చించారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పోడూరు, అక్టోబర్ -18, ప్రభాతవార్త: మండల కేంద్రం పోడూరు ఉప విద్యుత్ కేంద్రంలో 8 ఎం వి ఏ పరివర్తకం ఏర్పాటులో భాగంగా మండల కేంద్రం పోడూరు తో పాటు మిని మించిన పాడు, పండిత విల్లూరు, తూర్పుపాలెం, కవిటం, జగన్నాధపురం, వేడంగి, వేడంగి పాలెం, జిన్నూరు, మట్టపర్రు గ్రామాలకు ఉదయం నేడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు .విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఈఈ సురేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి మార్టేరు ఇండస్ట్రియల్ ఫీడర్ పై .ఉన్న ఆక్వా రైస్ మిల్లులకు .బుధవారం ఉదయం 8 గంటల నుండి గురువారం ఉదయం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. ఎందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# మద్దిలో కార్తీక మాసోత్సవాలను విజయవంతం చేయాలి


## - జంగారెడ్డిగూడెం ఆర్డీవో డాక్టర్ ఝాన్సీరాణి

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రముఖ దేవాలయంగా ఉన్న ఏలూరుజిల్లా జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెంలోని స్వయంభూ శ్రీమద్ది ఆంజనేయస్వామివారి దేవస్థానంలో జరగనున్న కార్తీక మాసోత్సవాలు, నవవింశతి (29వ) వార్షిక సప్తాహ మహోత్సవాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు సేవలందించాలని జంగారెడ్డిగూడెం ఆర్డీవో డాక్టర్ ఎం.ఝాన్సీరాణి అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మద్ది కార్తీక మాసోత్సవాలకు విజయవంతం చేయడానికి ఆర్డీవో ఝాన్సీరాణి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో కోఆర్డినేషన్ కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖ వారు ఏ ర్పాటు చేసే ప్రత్యేక శిబిరంలో సిబ్బందిని పెంచాలని, విద్యుత్ నిరాటంకంగా సరఫరా చేయాలని, ఆర్టీసీ వారు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని తదితర అంశాలను ప్రస్తావించి, ఆయా శాఖలకు పలు సూచనలు అందజేశారు. ఈ సమావేశానికి 14 శాఖల వారిని హాజరు కావాలని సమాచారం అందించిన, వారిలో కొంతమంది రాకపోవడంతో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆలయ కార్యనిర్వహనాధికారి ఆకుల కొండలరావు మాట్లాడుతూ ఆర్డీవో ఝాన్సీరాణి ఉత్సవ కమిటి చైర్మన్‌గా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. కార్తీక మాసంలో దేవస్థానంలో జరగనున్న వివిధ పూజా కార్యక్రమాలను వివరించారు. భక్తులకు ఎటువంటి



అసౌకర్యం కలగకుండా ధర్మకర్తల మండలి, వివిధ శాఖల అధికారుల సహకారంతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ కెవి.రమణరావు తదితరులు భక్తులకు ఏర్పాటు చేయవలసిన సౌకర్యాలను వివరించారు. ఈవో కొండలరావు మాట్లాడుతూ ఉత్సవాలు ప్రారంభమయ్యేలోగా మరొక సమావేశాన్ని వివిధ శాఖలతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. పలు శాఖల అధికారులు, సిబ్బంది మద్ది ఉత్సవాలకు తమ శాఖలు చేసే సౌకర్యాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఝాన్సీరాణి మాట్లాడుతూ కార్తీక మాస ఉత్సవాలు సందర్భంగా ఆలయం వద్ద డివిజన్‌లోని తహసీల్దార్లలో ఒక్కొక్కరికి ఒక రోజు నియమించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

# అన్నింటా కుమ్మక్కేనా?



తాళ్ళపూడి అక్టోబర్ 18 (ప్రభాతవార్త): ఎన్నికలప్పుడే కాకుండా దాడులు చేసేందుకు కూడా జనసేన పార్టీ పసుపు పార్టీ తో కుమ్మక్కై పని చేస్తోంది అని వైజాగ్ లో జరిగిన సంఘటన మరో సారి రుజువు చేస్తోంది అని రావురూపాడు కి చెందిన వైకాపా కేంద్ర కమిటీ సభ్యులు పుప్పాల వెంకట్రావు జనసేన పార్టీ ని తీవ్రంగా విమర్శించారు. కాపు సామాజిక వర్గ ప్రముఖులు దివంగత వంగవీటి రంగా మరణానికి మరియు కాపు సామాజిక బాంధవుడు ముద్రగడ కుటుంబాన్ని వీధికీడ్చి అక్రమ అరెస్ట్ లకు కారణమైన పసుపు పార్టీ తో చీకటి సంబంధాల్ని కొనసాగిస్తూ, జనసేన నాయకుడు ప్యాకేజీ నాయకుడి గా, పార్టీ ప్యాకేజి పార్టీ గా తయారయ్యాయి అని ఆరోపించారు. తమ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుగా ఏ కార్యక్రమాన్ని ప్రకటించినా, బాబు మాట ప్రకారం పవన్ కళ్యాణ్ ఒకరోజు ముందుగా అక్కడికి వెళ్లి హంగామా చెయ్యటం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# టి ఎ ఆర్ ఎల్ పై ఉపాధ్యాయులకు శిక్షణ

పెనుమంట్ర, అక్టోబర్ 17, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుమంట్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ పై గణితం, తెలుగు బోధించే 36 మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి శారద జ్యోత్స్న తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు గణితం బోధించే ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సామర్థ్యాలను వెలికి తీసే విధంగా శిక్షణ దోహదపడుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లుగా సాయి రెడ్డి, ప్రవీణ్ రాజు, కెఏఎంఎం తాయారు,



పెనుమంట్ర కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే సాయి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడా కారుల ఎంపిక



లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 18 చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని మండల విద్యాశాఖ అధికారి కే రామారావు అన్నారు. మంగళవారం మండలంలోని సింగ గూడెం హై స్కూల్లో మండలస్థాయి క్రీడా పోటీల క్రీడా కారుల ఎంపికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రామారావు మాట్లాడుతూ అండర్ 14 ,17 సంవత్సరాల బాల బాలికలకు కోకో, కబాడీ, టెన్నికాయిట్, వాలీబాల్, త్రోబాల్ మరియు అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల సెలక్షన్ జరుగుతుందని తెలిపారు .ఈ క్రీడా పోటీల ఎంపిక కోసం మండలంలో ఉన్న అన్ని హై స్కూల్స్ నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు .ఈ క్రీడా పోటీల సెలక్షన్ లలో క్రీడాకారుల కోఆర్డినేటర్ శ్రీమతి కే అలివేలుమంగా వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ ప్రకాష్ రెడ్డి ఏ కామేష్ విజయలక్ష్మి పాల్గొన్నారు .ఈ పోటీలలో ఎంపికైన వారు నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

# మేకల కాపరి దారుణ హత్య




గోపాలపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త: తూర్పు గోదావరి జిల్లా, గోపాలపురం మండలం సాగిపాడు గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్(45) అనే వ్యక్తి దారుణ హత్యకు గురైయ్యాడు. ఈ ఘటన మండలంలో తీవ్ర కలకలం రేపింది. ఇస్మాయిల్.. మేకలను మెపుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. దినచర్యలో భాగంగా సోమవారం మేకలను మేపకడానికి గ్రామ శివారులకు ఇస్మాయిల్ వెళ్ళాడు. అయితే.. ప్రొద్దుపోయినప్పటికీ మెకలు మాత్రమే ఇంటికి చేరుకోగా.. ఇస్మాయిల్ రాలేదు. దింతో తీవ్ర భయాందోళనలకు గురైన కుటుంబ సభ్యులు.. గ్రామ శివారులలోని పోలాల్లోకి వెళ్లి వేతకుతుండగా.. పోలాల్లోని పొదల్లో ఇస్మాయిల్ శవమై పడి ఉండటాన్ని గుర్తించారు. ఇస్మాయిల్ మృతదేహంపై తలపై, మేడపైన బలమైన గాయాలు ఉండటాన్ని గమనించి, గోపాలపురం పోలీసులకు సమాచారం అందించారు. దింతో రంగంలోకి దిగిన పోలీసులు సీఐ అనుసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వివరాలు సేకరించి, కేసు ధర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవపరిక్షల నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా.. గోపాలపురం మండలంలో నెల రోజుల వ్యవధిలోనే 3 దారుణ హత్యలు జరిగిన సంఘటనలను మండల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

# అయ్యప్పస్వామి ఆలయం వద్ద భిక్ష



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని గురవాయిగూడెం శ్రీఅయ్యప్ప స్వామివారి దేవస్థానంలో అయ్యప్ప దీక్షాధారులకు 45 రోజుల పాటు నిర్వహించనున్న భోజనం (భిక్ష) ఏర్పాటుకార్యక్రమాన్ని మంగళవావారం 14వ రోజు కొనసాగించారు. దాతలు దేవులపల్లి గ్రామానికి చెండిన కొండారెడ్డి కుమారుడు దివాకర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, స్వాములు, పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన మద్ది క్షేత్రం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామివారి దేవస్థానం మంగళవారం కావడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా పలువురు భక్తులు 108 ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో తమలపాకులతో అష్టోత్తర పూజలు నిర్వహించారు. కాగా, ఆలయానికి మధ్యాహ్నం 2.30 గంటల వరకు లక్షా 28వేల 400 రూపాయలు ఆదాయం భక్తుల ద్వారా సమకూరింది. ఆలయ నిత్యాన్నదాన సత్రంలో 1600మంది భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ పర్యవేక్షణలో భక్తులకు సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసరి సరితా విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ ఈవో ఆకుల కొండలరావు తెలిపారు.

# పవన్ ఒళ్ళు దగ్గర పెట్టుకో...

## - రంగా కోసం మాట్లాడే అర్హత నీకు లేదు..
## - నువ్వు ముమ్మాటికి చంద్రబాబు కు దత్తపుత్రుడివే..
## - పవన్ పై ఎమ్మెల్యే గ్రంధి ఫైర్



భీమవరంఅక్టోబర్ 18(ప్రభాతవార్త ) : పవన్ కళ్యాణ్ ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దివంగత వంగవీటి మోహనరంగా కోసం మాట్లాడే అర్హత పవన్ కళ్యాణ్ కి లేదని ఆయన స్పష్టం చేశారు. వంగవీటి మోహన్ రంగా ను చంపించిన చంద్రబాబుకు నువ్వు మద్దతిస్తూ ఆయన దత్తపుత్రుడుగా ఉన్నావని వ్యాఖ్యానించారు. కాపు ఎమ్మెల్యేల కోసం మాట్లాడటం నీకు తగదని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఓటు వేస్తేనే కాపు ఎమ్మెల్యేలు గెలిచారని, కానీ నువ్వు చంద్రబాబు చెప్పినట్లు రాజకీయాల్లో నడుస్తున్నావని ఎద్దేవా చేశారు. రంగాను చంపించిన సమయంలో నువ్వెక్కడున్నావ్ అని, కనీసం ఆయనకు సానుభూతి కూడా నువ్వు చూపించలేదని అన్నారు. వంగవీటి మోహన్ రంగా ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని అన్ని కులాలకు చెందిన వ్యక్తిగా ఆయన పేరు తెచ్చుకున్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు రంగా ను చంపించిన విషయం అందరికీ తెలిసిందేనని, ఆ సమయంలో రాష్ట్ర ప్రజలందరూ కూడా కులాలకు మతాలకు అతీతంగా రంగా హత్యను దృష్టిలో పెట్టుకుని ఆనాడు తెలుగుదేశం పార్టీని గద్దె దింపారని ఆయన గుర్తు చేశారు. నేడు అటువంటి చంద్రబాబుతో నువ్వు ప్రయాణిస్తూ కాపుల కోసం మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం పై పోలీసులను ఉసిగొల్పి చివరకు ఆయన కుమారుడిపై కూడా పోలీసులు దౌర్జన్యం చేసిన సందర్భంలో నువ్వు ఎందుకు స్పందించలేదని పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యే గ్రంధి ప్రశ్నించారు. నేడు పవన్ కళ్యాణ్ కారణంగా కాపు యువత భవిష్యత్తును కోల్పోతుందని ఆందోళన కరంగా ఉందని తెలిపారు. పవన్ కళ్యాణ్ సమాజంలో విధ్వంసం సృష్టించే విధంగా వ్యవహరిస్తున్నారని, ఆయన మాటలు విని యువత ఆయన బాటలో నడిస్తే వారి భవిష్యత్తు ఆందోళనకరంగా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ యువతను దృష్టిలో పెట్టుకుని ప్రసంగాలు చేస్తున్నారని, ఆ ప్రసంగాల వల్ల యువత సమాజంలో పెడదారి పట్టే అవకాశం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ముఖ్యంగా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. చంద్రబాబును అధికారంలోకి తీసుకురావడానికి పవన్ కళ్యాణ్ ప్యాకేజీ స్టార్ గా మారారని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. పవన్ కళ్యాణ్ కు సంబంధించిన జనసైనికులు తాలి బ న్ ల ను మించిపోయారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గుంటూరులో డీమార్ట్ ను దోచేసారని, విశాఖపట్నంలో ది సినిమా థియేటర్ ను ధ్వంసం చేశారని, రెండు రోజుల కిందట విశాఖపట్నంలో మంత్రుల కార్లపై దాడి చేసే స్థాయికి కూడా జనసైనికులు చేరుకున్నారని మండిపడ్డారు. 2019 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఇటు భీమవరం అటు గాజువాక నుండి పోటీ చేసి రెండు చోట్ల కూడా అపజయం పొందారని ఆనాడే పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వాన్ని ప్రజలు ముందుగానే గుర్తించారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ కి దమ్ముంటే 2024 ఎన్నికల్లో సింగల్ గా పోటీ చేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సవాల్ విసిరారు.

# పోలియో వ్యాధి నిర్మూలనకు దాతలు సహకరించాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : పోలియో వ్యాధి నిర్మూలనకు రోటరీకి దాతలు ఎంతో సహకరిస్తూ ప్రోత్సహిస్తున్నారని రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు రొంగల దేవీప్రసాద్ (కోకిల) అన్నారు. మంగళవారం స్థానిక ప్రతిభ పబ్లిక్ స్కూలులో అంతర్జాతీయ రోటరీ పోలియో నివారణ నిధి సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవీప్రసాద్ మాట్లాడుతూ ప్రతిభా స్కూలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా చైతన్యం అందించే క్రమంలో ముందుంటుందని, పోలియో నివారణ కృషికి అండగా నిలుస్తుందన్నారు. ప్రతిభ స్కూలు ప్రిన్సిపల్ కాసర లక్ష్మీసరోజారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ పోలియో నివారణ నిధికి ప్రతిభా చిన్నారుల తల్లిదండ్రుల సహకారంతో సామాజిక బాధ్యతలో భాగంగా అండగా నిలుస్తుందనానన్రు. అనంతరం ప్రతిభ పబ్లిక్ స్కూలు డైరెక్టర్ కాసర సత్యనారాయణరెడ్డి, కాసర సుభాష్‌రెడ్డి, సిబ్బందికి పోలియో నివారణ అవగాహన కరపత్రాలను రోటరీ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు కాళ్ళ వెంకటరామారావు, కేఎల్ఎన్.ధనకుమార్, బవిరిశెట్టి తిలక్, ప్రతిభవిద్యార్థులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని చితలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ అన్నారు. కామవరపుకోటలో మంగళవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం, ఓటరు జాబితా పరిశీలన కోసం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ఓటరు జాబితా పరిశీలన ద్వారా డిలీట్ చేసిన ఓట్లు యాడ్ చేసిన ఓట్లను గుర్తించి వాటిని తెలియపర్చాలన్నారు. ఈ సమావేశంలో జంగారెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, కామవరపుకోట మండల అధ్యక్షుడు కిలారి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కుక్కల మాధవరావు, అల్లూరి రామకృష్ణ, పెంటయ్య, అంబేద్కర్, రామారావు, నాని, ప్రసాద్, స్వామినాధ: తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎలీజాను పరామర్శించిన తిరుమలాపురం నాయకులు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా ఆయనను మంగళవారం జంగారెడ్డిగూడెం మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పరామర్శించారు. ఈ సందర్భంగా సంపూర్ణ ఆరోగ్యంతోతిరిగి ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా పాల్గొనాలని వారు ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ఎలీజాను కలిసిన వారిలో తిరుమలాపురం సర్పంచ్ కనుపర్తి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు రాజులపాటి అన్నవరం, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ లాల్ అహ్మద్, వేముల చంటి తదితరులు ఉన్నారు.

# ఉపాధి పనులు గుర్తించుటకు గ్రామ సభలు

పెనుమంట్ర ,అక్టోబర్ -18 ప్రభాతవార్త: గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2023-24 సంబంధించి పనులు గుర్తించి గ్రామ సభ ఆమోదం కొరకు గ్రామ సభలు ఏర్పాటు చేయటం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి పూర్ణ బాబ్జి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 వ తేదీన ఎస్ ఇల్లిందలపర్రు, మల్లిపూడి, 21వ తేదీన జుత్తిక, రామేశ్వరం 22 వ తేదీన గరువు, పెనుమంట్ర, 27 వ తేదీన, మాముడూరు, పోలమూరు 28 వ తేదీన వెలగలవారి పాలెం, భట్లమగుటూరు 29 వ తేదీన, ఆలమూరు, కోయ్యేటిపాడు 31 వ తేదీన, ఓడూరు, నే లమూరు మరియు నవంబర్ 1 వ తేదీన, సత్యవరం, వెలగలేరు, నవంబర్ 2 వ తేదీన, మార్టేరు, నెగ్గిపూడి గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతాయి అని .అన్నారు. సదరు గ్రామపంచాయతీలకు సంబంధించిన .గ్రామ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఆయా గ్రామాలలో టాంటాం వేసి ఉపాధి హామీ వేతనదారులు మరియు ప్రజాప్రతి నిధులు సచివాలయ సిబ్బంది విధిగా హాజరయ్యాలా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.


# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## పోలవరం డిఎస్పీ లతా కుమారి



కొయ్యలగూడెం, అక్టోబర్-18, ప్రభాతవార్త: విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియా పట్ల అప్రమత్తతో వ్యవహరించాలని పోలవరం డి.ఎన్.పి లతా కుమారి సూచించారు.మంగళవారం ఆమె స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్సై విష్ణువర్ధన్ తో కలసి విద్యార్థులకు సైబర్ నేరాలు పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలియని వ్యక్తుల యొక్క పరిచయాలను సోషల్ మీడియా ద్వారా స్వీకరించరాదని అన్నారు. నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆండ్రాయిడ్ ఫోన్లను వాడుకలలో ఉన్నట్లు సదరు ఫోనులో పరిచయం లేని వ్యక్తులు పంపే లింకులను ఓపెన్ చేయరాదని అన్నారు. ఎవరైనా తెలియని వ్యక్తులు పంపించే సందేశాల లింకులను ఓపెన్ చేస్తే మీ గోప్యమైనటువంటి సమాచారం మొత్తం సైబర్ నేరగాల్ల వలలో పడుతోందని అన్నారు. అలాగే సోషల్ మీడియా మాధ్యమాలలో లాటరీ వచ్చిందని మరియు వేరొక ఫోటోలుతో మరియు వాయిస్లతో మీతో మాట్లాడి మీకు నష్టం కలగజేస్తారని కావున ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా మాధ్యమాల పట్ల అవగాహనను కలిగి ఉండాలని అన్నారు. ఈ మధ్యకాలంలో ఫేక్ రుణ యాపుల ద్వారా తక్కువ మొత్తలను గురించి అతి త్వరగా రుణాలు పొందాలని కొంతమంది వ్యక్తులకు ఫేక్ ఉన్న యాప్లను పరిచయం చేయడం వలన వారు పెట్టే ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని డి.ఎస్.పి అన్నారు. అనంతరం, పోలవరం డిఎస్పీ కళాశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, తరగతుల గ్రూపుల వరంగా వేడం గారు తరవునుండి విద్యార్థులకు ఉ పయోగపడే విజ్ఞాన పుస్తకాలను బహుమతులుగా అందించారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి



టి.నర్సాపురం, అక్టోబర్ -18, ప్రభాతవార్త: టి. నర్సాపురం మండలం టి నర్సాపురం 1 సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు తెల్లం బాలరాజు పాల్గొన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్ధిదారులందరికీ చేరేలా ప్రభుత్వం అధికారులు వాలంటరీలు పనిచేయాలని పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు పేర్కొన్నారు. టి నర్సాపురం లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతి ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. పతి ఒక్కరు పెదవులపై చిరునవ్వు చూడాలని ఆశతో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ శ్రీను రాజు, మండల జడ్పీటిసి సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు, ఎంపీపీ ధారబోయిన లక్ష్మి ,టీ నర్సాపురం పిఎసిఎస్ అధ్యక్షులు దేవరపల్లి ముత్తయ్య, జగ్గవరం పిఎసిఎస్ అధ్యక్షులు వాసిరెడ్డి మధు, వైకాపా సీనియర్ నాయకులు వంటిపల్లి వెంకటేశ్వరరావు, దేవరపల్లి సీతారామయ్య నోముల సత్యనారాయణ వెళ్ళిది నాగబాబు మరియు గ్రామ సర్పంచ్ మోదుగు సునంద ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పోలీస్ సిబ్బంది అధికారులు వైయస్సార్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వీరవల్లిపాలెంకు ( రాజకీయ ) గ్రహణం పట్టింది..!?
## ఆధిపత్య పోరులో కుంటుపడుతున్న అభివృద్ధి

### వెనక్కీ మళ్ళనున్న రూ.కోటీ 55 లక్షల నిధులు
### జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించిన ఇరువర్గాల పార్టీలు




అయినవిల్లి, అక్టోబర్ 18 ( ప్రభాత వార్త ) : అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా ఉంది ఆ గ్రామ పరిస్థితి. గ్రామంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకుగాను జల జీవన్ పథకంలో భాగంగా ఇంటింటికి త్రాగునీరు అందించేందుకు ఆ గ్రామానికి ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో గ్రామంలో 2 వాటర్ ట్యాంకులు నిర్మించాల్సి ఉంది. అయితే ఇందులో మొదటగా ఒక వాటర్ ట్యాంకు నిర్మించేందుకు ఆ గ్రామం ఓ స్థలాన్ని కేటాయించింది. దీంతో గ్రామంలో ఆదిపత్య పోరు మొదలైంది. ఈ నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన కొంతమంది , జనసేన పార్టీకి చెందిన సర్పంచ్ తో పాటు మరి కొంతమంది ఆ స్థలంపై ఒకరికొకరు అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసుకున్నారు. దీంతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఈ వ్యవహారం కాస్త అధికారులకు తలనొప్పిగా మారింది. వివరాల్లోకి వెళ్ళితే జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా వీరవల్లిపాలెం గ్రామానికి రూ. కోటి 55 లక్షల మంజూరయ్యాయి. ఈ నిధులతో వీరవల్లిపాలెం గ్రామంలో ఒక వాటర్ ట్యాంక్ , నడిమి లంకలో మరో వాటర్ ట్యాంకును నిర్మించాల్సి ఉంది. ముందుగా వీరవల్లిపాలెం గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఎక్కడ ఏ ప్రాంతంలో నిర్మించాలనేది గ్రామంలో చర్చనీయాంశమైంది. తధానంతరం 13.09.2021న పంచాయతీ పాలకవర్గం సమావేశం అయింది. గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 71 లో వణువులమ్మ తల్లి గుడి వద్ద బల్క మిల్క్ సెంటర్ ను ఆనుకొని వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టేందుకు పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. మరలా 3.10.2021న పంచాయతీ పాలకవర్గం మరోసారి సమావేశం అయ్యింది. ఏపీఎస్ఆర్టీసీ బస్సు తిరిగే స్థలములో వనువులమ్మ తల్లి గుడి వెనుక గల కాలీ స్థలములో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికి త్రాగునీరు అందించేందుకు గాను వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టేందుకు పాలకవర్గం ఏకగ్రీవంగా మరో తీర్మానాన్ని అంగీకరించింది. అంతేకాకుండా జల జీవన్ కార్యక్రమంలో భాగంగా మెట్ల సత్యనారాయణరావు కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టేందుకు 09.3.2022న పంచాయతీ పాలకవర్గం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో విషయం 45లో తీర్మానం చేశారు. కానీ ఆ ప్రాంతం నుంచి అవుట్ గోయింంగ్ , ఇన్ గోయింగ్ పైప్ లైన్లు వెళ్లే మార్గం లేకపోవడంతో గ్రామకంఠం సర్వే నెంబర్ 71/19లో వనుములమ్మ తల్లి గుడి వద్ద గల కాలీ స్థలములో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయుటకు పంచాయతీ పాలకవర్గ సభ్యులు తీర్మానం 26లో ఆమోదించారు. ఈ నేపథ్యంలో 30.3.2022న సర్పంచ్ సలాది బుచ్చిరాజు అధ్యక్షతన పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు జలజీవన్ పథకంలో భాగంగా వాటర్ నిర్మాణానికి మెట్ల సత్యనారాయణరావు కాలనీలోనే భూమి పూజ చేశారు. దీనిని పురస్కరించుకుని సర్పంచ్ బుచ్చిరాజు పనులు చేపట్టేందుకు యంత్రాలను తీసుకుని మెట్ల కాలనీకి వెళ్ళే సమయంలో ఆ ప్రాంతానికి చెందిన రైతులు అడ్డుతగిలారు.తమ పంట భూమిలో పైప్ లైన్ వేసేందుకు అంగీకరించమంటూ భీష్మించుకుని కుర్చున్నారు.దీంతో గత్యంతరం లేని సమయంలో ముందుగానే పంచాయతీ సభ్యులు తీర్మానం చేసిన విధంగానే వనువులమ్మ తల్లి గుడి వెనుకాల వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టేందుకు సర్పంచ్ మరోసారి ముగ్గు వేసారు. దీంతో ఆ చుట్టుపక్కల ఉన్న నివాసప్రాంతల వారుతో సహా అధికార పార్టీకి చెందిన నాయకులు అడ్డు తగిలారు.ఎమ్మెల్యే చిట్టిబాబు ఏప్రాంతంలో భూమి పూజ చేసారో అదేప్రాంతంలో నిర్మాణం జరగాలని పట్టుపట్టారు. అప్పటివరకు మెట్ల కానీలో నిర్మాణం జరగనున్న వాటర్ ట్యాంక్ పైప్ లైన్ కు తమ పంట భూమి గుండా వేసుకునేందుకు తొలుత అంగీకరించిన రైతులు పనులు మొదలు పెట్టేందుకు పూనుకున్న తరుణంలో అడ్డగించడం ఆ గ్రామంలో అధికార పార్టీ నాయకుల మధ్య జరిగిన వర్గ విభేదాలే కారణంగా చెబుతున్నారు గ్రామస్థులు.ఐదుగురు రైతులు కమిటీలో వచ్చిన ట్రాక్టర్ ను పార్టీలో కష్టపడి పనిచేసే నాయకుడికి ఇవ్వడంలో ఏర్పడిన విభేదాలే నేడు వాటర్ పైప్ లైన్ కు అడ్డంకిగా మారిందని ఆపార్టీ నాయకులే బహిరంగంగా చెబుతున్నారు. ఈనేపథ్యంలో తొలుత తీర్మానం చేసిన చేటే ట్యాంక్ నిర్మాణ పనులు చేయాలని సర్పంచ్ సంకల్పించారు. దీనని పురస్కరించుకుని వైసిపికి చెందిన నాయకులు జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించారు. వనువులమ్మ తల్లి గుడి వెనుక ట్యాంక్ నిర్మాణం చేపడితే గ్రామానికే అరిష్టమని , వాస్తు దోషం అని ఇలా రకరకాలుగా ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా స్థల సేకరణలో రెవెన్యూ సిబ్బంది ముందుకు రాకపోవడంతో గుత్తేదారుడు కూడా ట్యాంక్ నిర్మాణానికి చొరవ చూపడంలేదని గ్రామస్తులు తెలుపుతున్నారు.ఇదిలావుండగా గ్రామానికి చెందిన పలువురు మహిళలు తాము త్రాగు నీరు లేక అష్టకష్టాలు పడుతున్నామని , రాజకీయ నాయకుల పోరులో గ్రామ అభివృద్ధి కంటిబడుతుందని దయచేసి మా గ్రామాన్ని పరిశీలించి త్రాగునీటి సమస్యను తీర్చేందుకు వాటర్ ట్యాంక్ నిర్మించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చిట్టిబాబు చొరవ తీసుకుని వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల సేకరణ సమస్యను తీర్చి , వీరవల్లిపాలెం గ్రామానికి పట్టిన రాజకీయ గ్రహణాన్ని తొలగించి ఇంటింటికీ త్రాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తాడికోనలో 'బెల్ట్' తీసేదెవరు.?
## గ్రామంలో అనధికార మద్యం విక్రయాలు...

అల్లవరం, అక్టోబర్ 18, (ప్రభాతవార్త) : సాయంత్రం అయితే చాలు పలు చోట్ల కిరాణా, షోడా షాపుల వద్ద మందుబాబులు క్యూ కడుతున్నారు. బెల్ట్ షాపులకు ఎటువంటి అనుమతులు లేకపోయినా శివారు గ్రామం కావడంతో విచ్చలవిడిగా మద్యం లూజు అమ్మకాలు సాగిస్తున్నారు. గ్రామంలో జరుగుతోన్న మద్యం బెల్ట్ అమ్మకాలపై గ్రామంలో పర్యవేక్షిస్తున్న సచివాలయ సిబ్బందికి సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో చీకటి పడితే చాలు విద్యార్థులు , మహిళలు గ్రామంలో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి కనిపిస్తోందని పలువురు వాపోతున్నారు. తాడికోన గ్రామ ప్రారంభంలో లోగడ అధికారిక మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. అయితే రాత్రిపూట మహిళలు, విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నామని దాదాపు నెల రోజుల పాటు గ్రామంలో ధర్నా నిర్వహించారు. అయితే అధికారిక మద్యం ఎట్టకేలకు తొలగించారు అధికారులు. ఇంతటి చైతన్యవంతమైన గ్రామంలో మద్యం విక్రయాలు జరుగుతుండడంతో స్థానికంగా తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. గ్రామంలో తాడికోన మెయిన్, పెదపేట తదితర ప్రాంతాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. కోడూరుపాడు ప్రభుత్వ దుకాణం నుంచి బల్క్ గా మద్యం కొనుగోళ్లు చేసి ఆపై గ్రామంలో లూజు విక్రయాలు సాగిస్తున్నారని తెలుస్తోంది. దీనిపై దృష్టిసారించి గ్రామంలో అనధికార బెల్ట్ షాపులను అడ్డుకట్టవేయాలని పలువురు కోరుతున్నారు.

## అత్యంత వైభవంగా గరుడవాహన సేవ



ఆత్రేయపురం, అక్టోబర్ 18( ప్రభాతవార్త ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి పదవ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి మలయప్ప అలంకరణతో గరుడవాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహించి నట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం మొత్తం రంగురంగుల సహజసిద్ధమైన పూలతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, సప్త కలశారాధన, మహా స్నపనం, వసంతోత్సవం, అష్టదళ పాద పద్మారాధన, ప్రధాన హోమములు, నీరాజన మంత్ర పుష్పము లు, సాయంత్రం స్వస్తి వచనము, ప్రధాన హోమములు, చతుర్వేద స్వస్తి, దిగ్దేవతా బలిహరణ, రాత్రి గరుడవాహన సేవ అనంతరం పెద్దసంఖ్యలో భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు దంపతులు, ఆలయ పర్యవేక్షకులు ఎం రాధాకృష్ణ, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, రెడ్డి చంటి రవి దేవి, ఏపు గంటి కనకారావు, శెనగల సత్యనారాయణ, రొట్టె రాజబాబు, వాడపల్లి సర్పంచ్ పోచిరాజు బాబు రావు దంపతులు, ఎంపీటీసీ సభ్యులు ఏపు గంటి వీర రాఘవులు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

## ఘనంగా అనూస్ ఏడవ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం



ఆత్రేయపురం, అక్టోబర్ 18( ప్రభాతవార్త ) : డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలికి చెందిన ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్నపూర్ణ ఇర్ఫాన్స్ సేవా సమితి (అనూస్) స్వచ్ఛంద సంస్థ ఏడవ వార్షికోత్సవ ప్రారంభ వేడుకలు మరియు డాక్టర్ మోహిత్ పుట్టిన రోజు, శ్యామ్ మాష్టారు ఉపాధ్యాయ వృత్తిలో జాయిన్ అయ్యి 20 సంవత్సారాలు పూర్తయిన సందర్భంగా స్థానిక భవిత ప్రత్యేక ప్రతిభావంతుల సెంటర్ లో ప్రత్యేక ప్రతిభా వంతులకు మంకీ క్యాప్ లు, రగ్గులు, స్వీట్స్ లను ఆత్రేయపురం మండల విద్యాశాకాధిఖారి వి.వర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అంగవైకల్యం వారికి శాపంలా మారకూడదని అందరూ వీరికి సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ మ్యాజిక్ ఫ్యామిలీ గత ఏడు సంవత్సరాలుగా నిర్విరామంగా నిరంతర అన్న దానం, వస్త్ర దానం, విద్యా దానం, ప్రజా ఆరోగ్యము కొరకు ఉచిత మెడికల్ క్యాంప్ లు నిర్వహించి ఉచితంగా పేదలకు మందులను పంపిణీ చేయడం, ఆను సకల కళల ఉచిత శిక్షణా కేంద్రం ద్వారా నూతన విద్యా విధానాన్ని అనుసరించి చిన్నారులకు వివిధ కళలలో ఉచిత శిక్షణను ఇవ్వడం, సంచార గ్రంధాలయం ద్వారా చిన్నారులకు ఇంటి వద్దే విజ్ఞాన బాండారాలను అందుబాటులో ఉంచడం, పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం వంటి కార్య క్రమాలు నిర్విరామంగా నిర్వహించడం ఒక్క మ్యాజిక్ ఫ్యామిలీ కి మాత్రమే సాధ్యమని పలువురు మ్యాజిక్ ఫ్యామిలీ సేవలను కొనియాడారు.

## హుషారుగా సాగుతున్న జ్యోతుల నవీన్ పాదయాత్ర




గండేపల్లి అక్టోబర్ 18 (ప్రభాతవార్త): జోరుగా,హుషారుగా జ్యోతుల నవీన్ పాదయాత్ర నాలుగో రోజు గండేపల్లి మండలం ఎన్ టి రాజాపురం టిడిపి నాయకులు కంటిపూడి సత్యనారాయణ ఇంటి వద్ద బయలుదేరి మల్లేపల్లి, సుబ్బయ్యపేట, ఉప్పలపాడు లో సాగింది. పాదయాత్రకు సంఘీభావంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు యనమల శివరామకృష్ణ, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనుబాబు లు జ్యోతుల నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు గండేపల్లి మండల తెలుగు రైతు అధ్యక్షులు అడబాల భాస్కరరావు,మల్లేపల్లి బిట్రా లచ్చయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మల్లేపల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి గుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జ్యోతుల నవీన్ హాజరై కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నాలుగో రోజు పాదయాత్ర సాగిందని మన అభిమాన నాయకుడు మా తండ్రి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని, రేపు రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతిచ్చి తిరుగులేని మెజార్టీతో జ్యోతుల నెహ్రూ ను గెలిపించడానికి నియోజకవర్గం ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్యదొర, ఎస్ వి ఎస్ అప్పలరాజు, కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులుకోర్పు సాయి తేజ, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు,నియోజావర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గడప గడప కూ మన ప్రభుత్వం లో ఎమ్మెల్యేకు నీరాజనాలు



రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త : మంగళవారం దూసరపాము పంచాయతీ ఎర్రంపాడు, సుబ్బంపాడు గ్రామాల్లో సర్పంచ్ చీడి శివ ఆధ్వర్యంలో జరిగిన గడప గడప కూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మికి ఎర్రంపాడు గ్రామంలో మహిళలు హారతులు ఇచ్చి, గుమ్మడికాయతో దిష్టి తీసి పూల తో స్వాగతం పలికారు. గడప పడప కూ వెళ్లి సమస్యలను ఆడిగితెలుసుకొన్నారు. భూమి ఎక్కువగా ఉండటం వల్ల రేషన్, పింఛన్ కోల్పోయామని ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. వారసత్వపు ఆస్తి మార్పుకు విస్తృతంగా గ్రామసభలు నిర్వహించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు అర్జీదారులకు వివరించి పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. జాతీయ రహదారి ప్రక్కన ఎర్రంపాడు జంక్షన్ నుండి గ్రామవరకూ రోడ్డు, వంతెన నిర్మాణానికి తోడ్పాటు ను అందించాలని సర్పంచ్ శివ ఎమ్మెల్యే ను కోరారు. చేరుకుంపాలెం పంచాయతీ సంజీవనగరంలో.సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన నాడు.నేడు పథకంలో మంజూరైన పాఠశాలల భవన నిర్మాణపనులకు ఎమ్మెల్యే పూజలను చేసి శంఖుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సొసైటీ అధ్యక్షులు, పార్టీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ , ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జడ్పిటిసి వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్ రాజు , దూసరపాము సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, కనిగిరి రాజబాబు, మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు,తోలాటి దుర్గాప్రసాద్, వైస్సార్సీపీ సర్పంచులు కొంగర మురళీకృష్ణ, ఆగూరి సుబ్బలక్ష్మి, మిరియాల గనిలక్ష్మి,, సవిరాల చంద్రుడు, కించు వెంకటలక్ష్మి, బూసరి సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు సప్పసత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, ఎంపీటీసీలు సుంద్రు లోవలక్ష్మి, అవుగడ్డ నిర్మలాదేవి, కనిగిరి గంగదుర్గ, కానేం అచ్చియ్యమ్మ, ఎంపీడీవో కె. బాపన్నదొర, డిప్యూటీ తహసిల్దార్ అల్లి సత్యనారాయణ, ఎంఈఓ తాతబ్బాయిదొర, ఆర్ డబ్ల్యు ఎస్ జేఈ మణికంఠ, మండల వ్యవసాయాధికారి రమేష్ నాయుడు, ట్రాన్స్ కో సబ్ ఇంజనీర్ జి.సురేష్ కుమార్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగజయలక్ష్మి , వెలుగు సిసి దయేంద్రరావు, హౌసింగ్ ఏఈ చలపతి, మత్స్యశాఖ సాయి, విఆర్వో నానాజీ, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ సుబ్రమణ్యం, జుర్రా జాన్ బాబు, నాగులపల్లి కుశరాజు,, భీమిరెడ్డి నాని, సప్పా ప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, కనిగిరి దుర్గాప్రసాద్,, గణజాల తాతారావు, కనిగిరి వీరబాబు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి ఎస్.ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సొసైటీలో బకాయి లేదంటూ రైతు.. చెల్లించాలంటూ సిబ్బంది
### -నిగ్గు తేల్చాలని రైతు ఆవేదన



గండేపల్లి అక్టోబర్ 18 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం జెడ్. రాగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని రాగంపేట కు చెందిన కందుల విశ్వేశ్వర కొండలరావు తనకు సొసైటీలో ఉన్న బకాయిలను చెల్లించి తిరిగి కొత్తలోన్ కు డాక్యుమెంటేషన్ చేయించే సరికి పాత క్రాఫ్ట్ లోన్ బకాయి ఉందని అందువలన కొత్త లోను మంజూరి కావడం లేదని సొసైటీ సిబ్బంది తెలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మార్చి 2021 లో మూడు లక్షల క్రాప్ లోన్ తీసుకున్నట్టు ఉన్నదని నేటి వరకు వడ్డీతో కలిపి సుమారు మూడు లక్షల పద్నాలుగు వేలు చెల్లించవలసి ఉందన్నారు. దీనిపై అధికారులు నిగ్గు తేల్చాలని కోరారు. ఈ విషయమై సీఈవో మూతిన సత్యనారాయణను వివరణ కోరగా క్రాఫ్ లోన్ బకాయి చెల్లించలేదని ఓవర్ డ్యూ కావడంతో, కొత్తగా డాక్యుమెంటేషన్ లోన్ కావడంలేదని పాత క్రాఫ్ట్ లోన్ క్లియర్ చేస్తే గాని కొత్త డాక్యుమెంటేషన్ పూర్తి కాదని రైతుకు చెప్పడం జరిగిందని బకాయి ఉండగా టైటిల్ డిడ్ ఇవ్వడం జరగదని తెలపడంతో సొసైటీలో నాకు బకాయి లేదంటూ ఆరోపిస్తున్నారన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

